




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

శుక్రవారం 23, మే, 2025




## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో

# వేగం పెంచాలి



రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి

- డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక పూర్తి చేయాలి
- జూన్ 2 కల్లా పైలట్ మండలంలో దరఖాస్తులన్నింటికి పరిష్కారం చూపాలి
- ఎదులాపురం మునిసిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దాలి
- కలెక్టరేట్‌లో ఇందిరమ్మ ఇండ్లు, భూ భారతి, ఎదులాపురం మునిసిపాలిటీ అభివృద్ధి పై సమీక్ష చేసిన మంత్రి పొంగులేటి

ఖమ్మం, మే -22 : ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఇందిరమ్మ ఇండ్లు, భూ భారతి, ఎదులాపురం మునిసిపాలిటీ అభివృద్ధి పై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను అధికారులు చిత్తశుద్ధి తో పూర్తి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల క్రింద మొదటి విడతగా ప్రతి మండలంలోని ఒక్కో గ్రామాన్ని ఎంపిక చేసి జిల్లా వ్యాప్తంగా 875 ఇండ్లు మంజూరు చేయగా, 475 ఇండ్లు గ్రౌండింగ్ అయినట్లు తెలిపారు.

2లో



- పల్లెల ప్రగతికోసం ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేశాం
- గ్రామాల్లో కనీస వసతుల కల్పన భాధ్యతను విస్మరించను
- పోడు పట్టాల సమస్యపై ప్రత్యేక దృష్టి సారిస్తా
- నియోజకవర్గంలో రహదారుల సమస్యకు శాశ్వత పరిస్కారం
- అభివృద్ధి నిర్మాణాల నాణ్యతను అధికారులు నిత్యం పర్యవేక్షించాలి
- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- రూ.157.5లక్షల నిధులతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు

## మారుమూల గ్రామాలకు సైతం

# గెలుపు ఫలాలు చేరవేస్తాం

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- మారుమూల గ్రామాలు, గిరిజన గుంపులును మరింత అభివృద్ధి చేసి చూపెడతానని కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రజలకు హామీ ఇచ్చారు. గురువారం మండల పరిధిలోని వివిధ గ్రామ పంచాయతీల్లో రూ.157.5లక్షల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ పల్లెల్లో ప్రగతి కోసం ప్రత్యేక ప్రణాళిక రచించి అన్ని విధాల అభివృద్ధి పరచడానికి ముందుకు సాగుతున్నట్లు తెలిపారు.

2వ పేజీలో...

- మమత నుంచి మరిన్ని వైద్య సేవలు
- మమత సంస్థల కార్యదర్శి పువ్వాడ జయశ్రీ

## పేదల ముంగిటికి

# మోకాలు మార్పిడి చికిత్స




ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్) : పేదల ముంగిటికి మోకాలు మార్పిడి చికిత్సను అందుబాటులోకి తీసుకు వచ్చామని అతి తక్కువ ఖర్చుతో మోకాలు మార్పిడి చికిత్సను అందిస్తున్నామని మమత వైద్య సంస్థల కార్యదర్శి పువ్వాడ జయశ్రీ తెలిపారు. ఇప్పటి వరకు ఆసుపత్రిలో 150 మందికి అత్యంత విజయవంతంగా మోకాలు మార్పిడి శస్త్ర చికిత్స నిర్వహించినట్లు ఆమె తెలిపారు. 150 మోకాలు మార్పిడి శస్త్ర చికిత్స విజయవంతంగా పూర్తయిన సందర్భంగా గురు వారం ఆసుపత్రిలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి వైద్య బృందానికి జయశ్రీ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జయశ్రీ మాట్లాడుతూ, మమత వైద్య సంస్థల ద్వారా పేదలకు నిరంతరం వైద్య సాయం అందిస్తున్నట్లు తెలిపారు. నాణ్యమైన అత్యాధునీక పద్ధతుల్లో మోకాలు మార్పిడి శస్త్ర చికిత్సను నిర్వహిస్తున్నామని పేదలకు అందుబాటులో కార్పొరేట్ సేవలను మమత అందిస్తుందని జయశ్రీ తెలిపారు.

2వ పేజీలో...




## రహదారుల వెంట ఇంకుడు గుంతల

# నిర్మాణం చేపట్టాలి

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, సూర్య (మేజర్ న్యూస్)- జిల్లా వ్యాప్తంగా ఉన్న రహదారుల వెంట ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం జల్ సంచెయ్ జన్ భాగీ దారి కార్యక్రమంలో భాగంగా రహదారుల వెంట ఇంకుడు గుంతల నిర్మించడానికి చేపట్టవలసిన చర్య గురించి సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.

2లో

# పేదల ముంగిటికి మోకాలు మార్పిడి చికిత్స

మొదటి పేజీ తరువాయి

అన్ని రకాల వ్యాధులకు మమత సంస్థ ద్వారా పేదలకు వైద్య సాయం అందిస్తున్నామని ఆమె తెలిపారు. మారిన పరిస్థితుల్లో రోగ నివారణ ఆర్థిక అంశాలతో ముడిపడినందున వీలైనంత మేర ఉచిత సేవలను అందించేందుకు మమత సంస్థ ప్రయత్నిస్తుందని తెలిపారు. ప్రముఖ మోకాలు శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ వీరగంధం ప్రసాద్ మాట్లాడుతూ ఇప్పటి వరకు నిర్వహించిన 150 ఆపరేషన్లు నూటికి నూరు శాతం విజయవంతమయ్యాయని, ఏ ఒక్కరికి ఎటువంటి ఇబ్బంది జరగలేదని ఆయన తెలిపారు. ఇతరత్రా సమస్యలు తలెత్తకుండా శస్త్ర చికిత్స నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మమత వైద్య, విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ నరేన్, డాక్టర్ సాయి శిరణి, మమత వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అనురాధ, మమత ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామస్వామి, ఆర్థోపెడిక్ ప్రొఫెసర్ డాక్టర్ వేణుగోపాల్, సర్జన్ డాక్టర్ బాలకృష్ణ, ఆసుపత్రి ఏవో టివి బాబు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మారుమూల గ్రామాలకు సైతం గెలుపు ఫలాలు చేరవేస్తాం

మొదటి పేజీ తరువాయి

గ్రామీణ ప్రాంతాలలో తనపై అపారమైన నమ్మకంతో నమ్మి ఓటేసి గెలిపించిన ప్రజలకు మౌలిక వసతులు కల్పన బాధ్యతను విస్మరించనని అన్నారు. పోడు పట్టాల సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి సమస్యకు పరిష్కారం చూపించడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సమిష్టి కృషి, నిర్ణయాలతో నియోజకవర్గంలో సమస్యలన్నీ పరిష్కరించుకుందామని, అభివృద్ధిలో ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుకున్నామని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ తహసిల్దార్ దార ప్రసాద్, ఎంపీడీవో విజయ భాస్కర్ రెడ్డి, పంచాయతీరాజ్ డిఈ రామకృష్ణ, ఎలక్ట్రికల్ ఏడిఈ , సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, కాంగ్రెస్ నాయకులు ఎర్రంశెట్టి ముత్తయ్య, బరపటి వాసు, సీపీఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొండా వెంకన్న, సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, నాయకులు శనగరపు శ్రీనివాసరావు, మన్యం వెంకన్న, మాజీ ఎంపీటీసీ వీర మోహన్ రావు, వై ఎస్ గిరి, నిమ్మల రాంబాబు, ఇట్టి వెంకట్రావు, జకరయ్య, వేములపల్లి శ్రీను, రంజిత్, సిహెచ్ శ్రీను, చెన్నయ్య, సీపీఐ, కాంగ్రెస్ నాయకులు, వివిధ శాఖల డిఈ లు, ఏఈ లు అధికారులు, స్థానిక ప్రజలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రహదారుల వెంట ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలి

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి రహదారి వెంట ఇంకుడు గుంతలు ఉండడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. వర్షపు నీరు నేలలోకి ఇంకి భూగర్భ జల మట్టం పెరుగుతుంది, తద్వారా నీటి కొరత సమస్య పరిష్కారం అవుతుందని అలాగే రహదారులపైన నీరు నిల్వకుండా రోడ్ల పాడైపోకుండా ఉంటాయి అని అన్నారు. ఇంకుడు గుంతలు రోడ్ల పక్కన, వర్షపు నీరు నిల్వడానికి ఎక్కువ అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి గ్రామ, మండలం, జిల్లాస్థాయిలో మార్కింగ్ లు పెద్ద ఎత్తున చేయాలని పంచాయతీ సెక్రటరీలను ఆదేశించారు. మార్కింగ్ చేసిన ప్రదేశాలలో జెసిబి ద్వారా పంచాయతీరాజ్ శాఖ ఏఈ ల పర్యవేక్షణలో ఇంకుడు గుంతలను త్రవ్వాలన్నారు. అనంతరం స్థానికంగా దొరికే చిన్న రాళ్లను గుంతలో నింపాలన్నారు. రానున్న వర్షాకాలంలో చుక్క వర్షపు నీరు కూడా వృధా కాకుండా భూమిలోకి ఇంకే విధంగా ఇంకుడు గుంతల నిర్మాణాలు పెద్ద ఎత్తున చేపట్టాలన్నారు. ఇంకుడు గుంతల నిర్మాణం సరైన పద్ధతిలో చేపట్టాలని వర్షపు నీరు గుంతలోకి చేరే విధంగా మాత్రమే నిర్మాణం ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఇంకుడు గుంత నిర్మాణం అనంతరం త్రవ్విన మట్టిని అలా వదిలేయడం ద్వారా ఇంకుడు గుంత నిర్మాణం చేపట్టి ఎటువంటి ఉపయోగం ఉండదని, కాబట్టి ఇంకుడు గుంత నిర్మించిన వెంటనే మట్టిని తొలగించాలని అధికారులను ఆదేశించారు. నిర్మించిన ప్రతి ఇంకుడు గుంత ఫోటోలను జెల్ సంజయ్ జెన్ భాగి దారి పోర్టల్ లో అప్లోడ్ చేయాలన్నారు. దేశంలోనే జల్ సంచయ్ జన్ భాగీదారి కార్యక్రమంలో జిల్లా రెండవ స్థానంలో ఉందని ఇంకా పెద్ద ఎత్తున ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టి మొదటి స్థానంలో నిలవాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలి..

మొదటి పేజీ తరువాయి



420 కి పైగా ఇండ్లు బేస్మెంట్ లెవల్ పూర్తి చేయగా, మొదటి విడత లక్ష రూపాయలు మంజూరు చేశామన్నారు. ప్రస్తుతం ఇండ్లు కట్టుకొవడానికి సిద్ధంగా లేని వారి నుండి అంగీకారం తీసుకొని, అర్హులైన మరొకరికి మంజూరు కు చర్యలు తీసుకోవాలని అన్నారు. డ్వాక్రా ద్వారా రుణాలు అవసరమయ్యే వారికి అందించాలని, డ్రాప్ అయ్యే వారిని రెండో విడతలో కేటాయించాలని అన్నారు. ప్రతి సోమవారం విడతల వారి డబ్బును మంజూరు చేసి, లబ్ధిదారులకు అందిస్తున్నామన్నారు. రెండో విడత క్రింద నియోజకవర్గానికి 3500 ఇండ్లు కేటాయించగా, జిల్లాకు 17983 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు లక్ష్యం కేటాయించామన్నారు. 12276 ఇండ్లకు సంబంధిత నియోజకవర్గాల నుండి మంజూరు కు ప్రతిపాదనలు రాగా, ఇప్పటివరకు 7212 ఇండ్లు ఇంచార్జ్ మంత్రివర్యుల ఆమోదం పొంది, జాబితా అందిందన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించి, లబ్ధిదారుల జాబితా వచ్చే నెల మొదటి వారంలో పూర్తి చేయాలన్నారు. అర్హులైన లబ్ధిదారుల ఎంపికకు విధి విధానాలు ఖచ్చితంగా అమలు పర్చాలన్నారు. కడు పేదవారు, ఇండ్ల స్థలం లేనివారిని ఎంపిక చేయాలన్నారు. భూ భారతి-2025 క్రింద ప్రతి మండలంలో అవగాహన సదస్సులు నిర్వహించామన్నారు. పైలట్ ప్రాజెక్ట్ క్రింద జిల్లాలోని నేలకొండపల్లి మండలాన్ని ఎంపిక చేసి, మండలంలోని అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, భూ సమస్యల దరఖాస్తులు స్వీకరించామన్నారు. రెండో విడతగా జిల్లాలోని బోనకల్ మండలంలోని అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించామన్నారు. నేలకొండపల్లి మండలంలో రెవెన్యూ సదస్సుల ద్వారా 3264 దరఖాస్తులు స్వీకరించగా, అందులో 1786 సాదా బైనామ దరఖాస్తులు ఉన్నట్లు తెలిపారు. కోర్ట్ నుండి సాదా బైనామా విషయమై కేస్ వెకేట్ కాగానే, దరఖాస్తులు పరిష్కారం చేసేలా విచారణ లు, సర్వేలు పూర్తిచేసి, సిద్ధం చేయాలన్నారు. ప్రభుత్వ భూమి, భూసేకర చేసిన భూమి విషయంలో జాగ్రత్తలు చేపట్టాలన్నారు. అసైన్డ్ భూముల్లో ఉన్న పేదవారికి పట్టాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. సిసిఎల్ఏ నుండి ఏలాంటి ఉత్తర్వులు కావాలన్న సమాచారం ఇవ్వాలన్నారు. జిల్లాలోని ఎర్రుపాలెం మండలం మూలుగుమాడును రీ సర్వే కి పైలట్ గ్రామంగా ఎంపిక చేశామన్నారు. పైలట్ గ్రామంలో రీ సర్వే పూర్తిచేస్తే, భవిష్యత్తులో రాష్ట్ర మంతటికి రీ సర్వే కి సమస్యలు విషయమై క్లారిటీ వస్తుందన్నారు. రీ సర్వే లో ప్రజల ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని, రీ సర్వే తో నక్ష తయారుతో మంచి జరుగుతుందా, సమస్యలు పరిష్కారం అవుతున్నాయా, ఎందరికి మంచి జరుగుతుంది వాస్తవ నివేదిక సమర్పించాలన్నారు. జూన్ 2 నుండి అన్ని మండలాల్లో సర్వేకి, మండలానికి 2 టీములు సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో 465 మంది లైసెన్స్ సర్వేయర్లకు దరఖాస్తు చేశారని, రిటైర్, ప్రస్తుత సర్వేయర్లతో వీరందరికి శిక్షణ ఇవ్వాలన్నారు. శిక్షణ సోమవారం నుండి ప్రారంభించాలని, శిక్షణకు జిల్లాలో పక్కా ప్రణాళిక చేయాలన్నారు. ఎదులాపురం మునిసిపాలిటీ ని ఆదర్శంగా తీర్చిదిద్దే%శీ%దుకు చేపట్టాల్సిన పనుల విషయమై ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. మునిసిపాలిటీ లో 32 వార్డులు, 60 వేల జనాభా ఉందన్నారు. పారిశుద్ధ్యం, పెండింగ్ బిల్లులు, అనుమతులపై దృష్టి పెట్టాలన్నారు. వ్యర్థాల నుండి ఆదాయం సమకూరే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. కావాల్సిన సిబ్బంది ఏర్పాటుచేస్తామన్నారు. ప్రభుత్వ భూమిని గుర్తించి, రక్షణ చేయాలన్నారు. త్రాగునీటి, రోడ్లు, సదుపాయాల, హై టెన్షన్ వైర్ల తరలింపు కు చర్యలు తీసుకోవాలని అన్నారు. తీగల వంతెన నిర్మాణంలో ఇండ్లు కోల్పోయిన 28 మంది పేదవారికి ప్రత్యామ్నాయ స్థలం చూపాలన్నారు. తక్కువ మొత్తంలో అందంగా మునిసిపాలిటీ ని తీర్చిదిద్దేందుకు ప్రణాళిక చేయాలన్నారు. సమీక్షలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల వేగవంతానికి నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించామన్నారు. భూ భారతి క్రింద పైలట్ మండలాల భూ సమస్యల పరిష్కారానికి కార్యాచరణ చేశామన్నారు. ఎదులాపురం మునిసిపాలిటీ లో పారిశుద్ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టామన్నారు. మునిసిపాలిటీ అభివృద్ధి కి ప్రాధాన్యత ప్రకారం పనులు చేపట్టనున్నట్లు కలెక్టర్ అన్నారు. ఈ సమీక్ష లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, ఆర్డీవోలు నర్సింహారావు, రాజేందర్, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, ఎదులాపురం మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, తహశీల్దార్లు వెంకటేశ్వర్లు, రమాదేవి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓసి నిర్వాసితులకు పరిహారం కోరుతూ అఖిలపక్షం ప్రదర్శన, ర్యాలీ





ఎమ్మార్వో కార్యాలయం ఎదుట నిరసన తెలిపిన అఖిలపక్షం

**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పునరావాసం, పరిహారం చెల్లించాలని కోరుతూ గురువారం అఖిలపక్షం నాయకులు కార్యకర్తలు నిరసిస్తూ పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తాసిల్దార్ కు అందజేశారు. ఈ సందర్భంగా అఖిలపక్షం నాయకులు మాట్లాడుతూ ఓసి నిర్వాసితులకు పరిహారం చెల్లించకుంటే జేకే ఓసీని అడ్డుకుంటామని సింగరేణి యాజమాన్యాన్ని హెచ్చరించారు. ఎమ్మార్వో జోక్యం చేసుకొని నిర్వాసితులకు న్యాయం చేయాలని కోరారు. సింగరేణి ఓసీ మినహా మిగిలిన క్వార్టర్స్, సొంత ఇండ్ల భూమిని రెవెన్యూ కు అప్పగించాలని, ఓసీ ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధిని సింగరేణి సంస్థ చేపట్టాలని, ఈ ప్రాంత యువతకు ఉద్యోగం ఉపాధి అవకాశాలు సింగరేణి కల్పించాలని డిమాండ్ చేశారు. ఓసీ తీసే ప్రాంతం మినహా మిగిలిన సింగరేణి క్వార్టర్స్ సొంత ఇండ్ల భూమిని రెవెన్యూ కు అప్పగించాలన్నారు. ఓసీ ప్రభావిత ప్రాంతాల్లో త్రాగు నీరు, పారిశుధ్యం, రోడ్లు డ్రైనేజీ, ఇందిరమ్మ ఇళ్లు సింగరేణి సంస్థ ద్వారానే చేపట్టాలని, ఓసీ ప్రభావిత ప్రాంతాల యువతకు ఉద్యోగ, ఉపాది అవకాశాలు కల్పించాలని, సింగరేణి ఓసీ ప్రభావిత ప్రాంత ప్రజల బాగోగులు చూడకుండా నిర్లక్ష్యం వహిస్తే ఓసీ పనులు సాగనివ్వమని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సీపీఎం పార్టీ జిల్లా నాయకులు అబ్దుల్ నబి అధ్యక్షతన జరిగిన సభలో సీపీఐ జిల్లా నేత కె. సారయ్య, సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నేత కే సారంగపాణి, కాంగ్రెస్ నేత ప్రముఖ న్యాయవాది సూరపాక సత్యనారాయణ, బిఆర్ఎస్ మాజీ వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్కుమార్, సీపీఎం తాళ్లూరి కృష్ణ, ఎంఎల్ న్యూ డెమోక్రసీ నేత రాంసింగ్ పాల్గొని మాట్లాడుతూ నిర్వాసితులకు ప్యాకేజీ ఇవ్వాలని క్వార్టర్స్‌లో నివసిస్తున్న వారికే క్వార్టర్స్‌ను అప్పగించాలని, ఓసీ ప్రభావిత ప్రాంతాల్లో సింగరేణి సంస్థ ద్వారానే త్రాగునీరు రోడ్లు డ్రైనేజీ పనులువీధి దీపాలు, పారిశుధ్య పనులు చేపట్టాలనిడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పూనెం సురేందర్, విజయలక్ష్మి నగర్ మాజీ సర్పంచ్ పూనెం కవిత, తిలక్ నగర్ మాజీ సర్పంచ్ దనసరి వసంత, వెన్నంపల్లి శ్రీనివాస్ సీపీఐనేతగుళ్ల మొగిలి, టీడీపీ నాయకుడు గుళ్ల సదయ్య, ఘాజీ, సదరం మహేష్ రాసుద్దీన్, టీ లాలు సిపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, దనసరి రాజు, మాచర్ల విజయ్, పోతిరెడ్డి సారంగపాణి, బి హర్సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## "ఆపరేషన్ కగార్" పేరుతో హత్యాకాండను కొనసాగిస్తున్నారు

### సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో నల్ల జెండాలతో నిరసన




**ఇల్లందు టౌన్, సూర్య( మేజర్ న్యూస్) –** మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావుతో సహ 25కి పైగా మావోయిస్టులను హత్య చేయడాన్ని ఖండిస్తూ గురువారం ఇల్లందు సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ కార్యాలయంలో నల్ల జెండాలతో నిరసన తెలిపారు. ఈ సందర్బంగా సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ ఇల్లెందు పట్టణ కార్యదర్శి ఎండి. రాసుద్దిన్ మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా మధ్య భారత అడవుల్లో కేంద్ర ప్రభుత్వం "ఆపరేషన్ కగార్" పేరుతో హత్యాకాండను కొనసాగిస్తుందన్నారు. ఛత్తీస్ గాడ్ రాష్ట్రంలోని నారాయణపూర్ జిల్లా అబూజ్ మడ్ లో బుధవారం ప్రభుత్వ బలగాలు జరిపిన కాల్పుల్లో మావోయిస్టు పార్టీ ప్రధానకార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరాజుతో పాటు 25కి పైగా హత్య చేసిందన్నారు. శాంతి చర్చలకు మావోయిస్టు పార్టీ కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నపటికి ప్రభుత్వం ముందుకు రావడంలేదని విమర్శించారు. దేశ పౌరులను హత్యలు చేస్తూ అడవి నుండి ఆదివాసీలను ఖాళీ చేయించి, అడవి సంపదను కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టడానికే ప్రభుత్వం ఆపరేషన్ కగార్ చేపట్టిందని అన్నారు. ఆపరేషన్ కగార్ ని వెంటనే నిలిపివేసి, పోలీస్ బలగాలను వెనక్కి రప్పించాలని, ప్రభుత్వం చేస్తున్న ఈ హత్యలపై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జిలచే న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి సిపిఐ(ఎం-ఎల్)న్యూ డెమోక్రసీ మండల,పట్టణ నాయకులు తోడేటి నాగేశ్వరరావు,డి. మోహన్ రావు,గూళ్ళ సదయ్య,టి.లాలు,టి యుయం.చారి తదితరులు పాల్గొన్నారు.

## హరి హర క్షేత్రంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

### ఎమ్మెల్యే కోరం కనకయ్య దంపతుల పేరుతో అన్నదానం



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) –** పట్టణంలోని ప్రముఖ హరిహర క్షేత్రంలో హనుమాన్ జయంతి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. భక్తులతో పోటెత్తిన ఈ కార్యక్రమంలో హనుమాన్ చాలీసా, భజనలు భక్తులను విశేషంగా ఆకర్షించాయి. ఈ సందర్భంగా ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, లక్ష్మీ దంపతుల పేరుతో మాజీ కౌన్సిలర్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మడుగు సాంబమూర్తి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు కోరం కనకయ్య సతీమణి కోరం లక్ష్మి, మాజీ కౌన్సిలర్ మడుగు సాంబమూర్తి ఆయన సతీమణి వెంకటలక్ష్మి, హరి హర క్షేత్రం ఆలయ చైర్మన్ గందె సదానందం, ఈవో సూర్యప్రకాష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిల్లా శ్రీను, బొళ్ళ సూర్యం, హరినాద్ బాబు, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ ఉలింగ సతీష్,గిన్నారపు రవి, బొల్లి రాజు, బాబురావు, మేకల నగేష్, మాధవ్, శంకర్, వెంకన్న,సాయి,మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు జిల్లా జట్టు ఎంపిక

### జిల్లా బాక్సింగ్ ప్యాట్రాన్ యెర్రా కామేష్



**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) –** ఈ నెల 24వ తేదీ నుంచి 27వ తేదీ వరకు మంచిర్యాల జిల్లాలో జరగనున్న టైసన్ కప్ ఓపెన్ రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే జిల్లా జట్టును గురువారం బాక్సింగ్ జిల్లా ప్యాట్రన్ యెర్రా కామేష్ ప్రకటించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 1వ తేదీ నుండి స్థానిక ప్రగతి మైదానంలో బాక్సింగ్ సమ్మర్ కోచింగ్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో జరిగే బాక్సింగ్ పోటీలలో భాగంగా సబ్ జూనియర్స్ విభాగం నుండి గోనెల నిశాంత్ కుమార్, దాసరి హేమంత్, రాచకట్ల వినయ్, బొల్లోజు మహేశ్, ఆముదాల విజయ్ భాగ్యేష్, జూనియర్ విభాగం నుండి జిజుల అజిత్,జూనియర్ విభాగం నుండి గోనెల అక్షయ్ కుమార్ లను ఎంపిక చేసినట్టు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు మంచిర్యాలలో రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీల్లో పాల్గొనడం జరుగుతుందని రాష్ట్ర స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులను తెలంగాణ బాక్సింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గోవాలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాక్సింగ్ జిల్లా జనరల్ సెక్రటరీ వై. శివ సుబ్రమణ్యం, ఉపాధ్యక్షులు,నేషనల్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్,పవర్ హౌస్ జిమ్ నిర్వాహకులు షమీఉద్దీన్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాలోత్ రాజా,యెర్రా ధనుంజయ్,సుహాస్ అద్వైత్,నున్న శివ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన సాబీర్ పాషా



**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)–** హనుమాన్ జయంతి సందర్భంగా రామవరం సి అర్ పి క్యాంపు లోని హనుమాన్ ఆలయం వద్ద కమిటీ వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా ప్రారంభించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ గత 40 ఏళ్లుగా ఈ ఆలయ ప్రాంగణంలో కుల మతాలకు అతీతంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించటం ఎంతో అభినందనీయం అని కమిటీ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు కంచర్ల జమలయ్య, పాటి మోహన్రావు మునిగడప వెంకటేశ్వర్లు, గుత్తుల శ్రీనివాస్, మర్రి గోపికృష్ణ, సుధాకర్ రాజు, అశోక్, దిలీప్ గుప్తా, సందబోయిన శ్రీనివాస్, కుమార్, సతీష్, జాన్, ఏసు, చిన్న, మిల్కీ, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## కేటీపీస్ 5,6 దశలలో భాగ్యరెడ్డివర్మ జయంతి ఉత్సవాలు



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** పాల్వంచలో కేటీపీస్ 5, 6 దశల చీఫ్ ఇంజనీర్ ఎం ప్రభాకర రావు ఆధ్వర్యంలో కేటీపీస్ – 6వ స్టేజి ఏడిఎం బిల్డింగ్ లాంజ్లో భాగ్య రెడ్డి వర్మ 137 వ జయంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా చీఫ్ ఇంజనీర్ ఎం ప్రభాకర రావు హాజరై ప్రసంగిస్తూ భాగ్య రెడ్డి వర్మ సాధారణ దళిత కుటుంబంలో జన్మించి కులవివక్ష, అంటరానితనం, కుల నిర్మూలన, అవిద్య, మూఢ నమ్మకాలు, జంతు బలులు మొదలగు సామాజిక రుగ్మతలపై అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడని కొనియాడారు. ఆనాటి సమాజానికి దిశా నిర్దేశం చేసిన గొప్ప దార్శనికుడన్నారు. అలాగే వారి జీవితాన్ని మనమందరం ఆదర్శంగా తీసుకొని, కష్టపడి పనిచేసి సంస్థ అభివృద్ధిలో భాగ స్వాములవ్వటమే గాక సమాజంలోని బడుగు, బలహీన వర్గాల వారికి మన వంతు సాయం అందించాలని, అదే మనం భాగ్య రెడ్డి వర్మకి ఇచ్చే ఘన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈలు టి.సత్యనారాయణ, జివి. ధర్మారావు, పి కృష్ణ, డివై సిసిఏ పి రామారావు, ఇంచార్జ్ ఎస్ఈ వరప్రసాద్, సేఫ్టీ డిఈ సమ్మయ్య, ఎస్పిఏఫ్ ఆర్ఐ డి కిరణ్, వెల్ఫేర్ ఆఫీసర్ భాగం రాధా కృష్ణ,ఇంజనీర్లు, కార్మిక సంఘాల ప్రతినిధులు,ఇంజనీర్లు, కార్మికులు, అధికారులు, ఆర్టిసన్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించండి

### సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేత



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని గ్రామాలలో అనేక సమస్యలతో స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదురుకుంటున్నారని, వెంటనే ఆ సమస్యలను పరిష్కార మార్గం చూపాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల ముందు ధర్నా, నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని స్థానిక తాసిల్దార్,ఎంపీడీవో లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గద్దల శ్రీనివాస్,మండల కార్యదర్శి పాయం నర్సింహారావు, మండలకమిటీ సభ్యులు అశోక్రెడ్డి, సుధాకర్రెడ్డి,దండి రాములు, ఎం.సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## టీజేఎఫ్ రజతోత్సవ సంబరాలను విజయవంతం చేయండి

### కల్లోజి శ్రీనివాస్, గుర్రం రాజేష్

### ఈ నెల 31న చలో హైదరాబాద్




**ఇల్లందుటౌన్, సూర్య (మేజర్న్యూస్)–** తెలంగాణ జర్నలిస్టు ఫోరం (టీజేఎఫ్) 25వసంతాల సంబరాల రజోత్సవాలను విజయవంతం చేయాలని టీజేఎఫ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కల్లోజి శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గుర్రం రాజేష్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్లో గోడ పత్రికలను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈనెల 31న హైదరాబాద్ లో నెక్లెస్ రోడ్డులోని జలవిహార్లో టీజేఎఫ్ రజతోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2001 మే 31న ఆవిర్భవించిన తెలంగాణ జర్నలిస్టుల ఫోరం తెలంగాణ రాష్ట్రం సాధించేంత వరకు, 2014 దాకా ఎన్నో సందర్భాల్లో క్రియాశీలక పాత్ర పోషించిందని తెలిపారు. ఇంతటి చారిత్రక నేపథ్యం కలిగిన జర్నలిస్ట్ ఫోరం రజతోత్సవ సంబరాలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి అధిక సంఖ్యలో తరలివేలుదామని పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అనే నినాదం పుట్టిన ఓరుగల్లు చైతన్యాన్ని మరోసారి చూపించాల్సిన చారిత్రక అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి మహమ్మద్ షఫీ, టెంజు జిల్లా అధ్యక్షులు పట్టి కొండ రవి, జిల్లా కార్యవర్గ సభ్యులు తాండ్ర రాజ్ కుమార్, సిరికొండ ప్రసాద్, మధు, ఎస్. రాజేష్, ఇల్లందుల నాగేశ్వరరావు, శేషు, సంతోష్, సురేంద్రబాబు, దానియేల్, రవి, చాంద్, సురేష్, రాజశేఖర్, నందు, విజ్ఞాన్, రాజేష్, వీరన్న,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసిన తహసిల్దార్



**మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్) –** మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజా భవన్ లో మణుగూరు తాసిల్దార్ గా నూతన బాధ్యతలు చేపట్టిన అద్దంకి నరేష్ గురువారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల గుచ్ఛాన్ని అందజేసారు. అనంతరం ఎమ్మార్వోకి శు భాకాంక్షలు తెలియజేసి ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తెలియజేశారు.

## గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం



అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్)- మండలంలో చింతలచెరువు గ్రామం లో యాదవులుచే నూతనంగా నిర్మిచబడిన గంగ గుడిలో గంగమ్మ, పోతురాజు విగ్రహముల ప్రతిష్ట కార్యక్రమనికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు విచ్చేసి గంగమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరై గంగమ్మ తల్లిని దర్శించుకోవడం చాలా ఆనందకరమని ఈ గుడి నిత్యం భక్తులతో పూజలు అందుకుంటుందని గుడికి సంబంధించి పూర్తి సయ సహకారాలు అందిస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 24 25 తేదీలలో ఏఐయుకేఎస్ జిల్లా ప్రధమ మహాసభలు

### జయప్రదం కై ఏఐయూకేఎస్ ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ





దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) - ఈ నెల 24 25 తేదీలలో దమ్మపేటలో జరుగు అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధమ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ (యం ఎల్) మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము పిలుపునిచ్చారు.దీనిలో భాగంగా గురువారం గోపాలపురం గ్రామం నుంచి గంగులపల్లి, నాగుపల్లి ,పట్వారి గూడెం ,పార్కుల గండి, నాచారం, ముష్టిబండ, మందలపల్లి మీదుగా దమ్మపేట వరకు మోటర్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అయన మాట్లాడుతూ జిల్లాలో రైతాంగ సమస్యల మీద ఎన్నో రాజీలేని పోరాటాలు నిర్వహించడం జరిగిందన్నారు. కల్తీ విత్తనాలు ఎరువులను నివారించాలని, మార్కెట్ సౌకర్ కల్పించాలని గిట్టుబాటు ధరల కోసం పార్లమెంటులో చట్టం చేయాలని, కేంద్రం తెచ్చిన మూడు రైతు వ్యతిరేకణాల చట్టాలను రద్దు చేయాలని, భారతి విద్యుత్ సౌండబిలను ఉపసంహరించుకోవాలని దేశ రాజధాని అయిన ఢిల్లీలో జరిగిన రైతాంగ ఉద్యమంలో తమ రైతు సంఘం పాల్గొన్నదని తెలిపారు. ఈ మహ సభల సందర్భంగా ఈ నెల 24న సాయంత్రం 5గంటలకు జయలక్ష్మి సినిమా థియేటర్ నుంచి భారీ ప్రదర్శన నిర్వహించి సంతపాకల స్థలం లో బహిరంగ సభ నిర్వహించటం జరుగుతుందని తెలిపారు.ఈ సభకు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, అఖిల భారత ఐక్య రైతు సంఘం జాతీయ కన్వీనర్ కెచ్చల రంగారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి ప్రభాకర్, సిపిఐ (ఎంఎల్)మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్ద భిక్షం, పౌరహక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కూకలకుంట రవి, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు అమర్లపూడి రాము, ఏఐయూకేఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బుర్ర వెంకన్న, కల్లూరి కిషోర్ తదితరులు పాల్గొని ప్రసంగించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కుర్సం ముత్యాలరావు, పందురి వీరబాబు, చాప ముత్యాల రావు, తమ రాముడు, కుంజ కాంతారావు , తెల్లం నాగేష్, బండి ఆదినారాయణ, కేసరి వెంకటేష్, కాక వెంకటేష్, గంగాధర నాగమణి,ముక్తేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో చెట్ల కోసం మహిళలు కార్యక్రమం



ఇల్లందు, సూర్య (మేజర్న్యూస్) - ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా స్థానిక ఇల్లందులపాడు చెరువు కట్ట మీద జూన్ 5వ తేదీ నుండి దశలవారీగా ఎనిమిది వందల మొక్కలను నాటడానికి మున్సిపల్ కమిషనర్ చింత శ్రీకాంత్ ఆధ్వర్యంలో ప్రణాళిక తయారైంది. సందర్భంగా గురువారం జరిగిన కార్యక్రమంలో మొక్కలను నాటి వాటిని సంరక్షించే బాధ్యతను మహిళా సంఘాలకు అప్పగించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి ఈ మురళి కృష్ణ, పెప్మ టీఎంసీ నాగయ్య ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ నెల 26 నుండి సర్వేయర్లకు శిక్షణ తరగతులు





జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, సూర్య (మేజర్ న్యూస్) - భూభారతి చట్టంలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు భూమి సర్వే చేయడం కోసం లైసెన్సు సర్వేయర్లుగా ఎంపికైన వారికి ఈనెల 26 నుండి జూలై 26 వరకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. కొత్తగూడెం మైనింగ్ కళాశాలలో లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ కోసం జరుగుతున్న ఏర్పాట్లను గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కళాశాలలో తరగతి గదులు, డ్రాయింగ్ రూమ్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 426 అభ్యర్థులకు 50 రోజుల పని దినాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ శిక్షణలో భాగంగా అభ్యర్థులకు ఉదయం 9 గంటలకు క్షేత్రస్థాయిలో శిక్షణ, 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు థియరీ, ప్రాక్టికల్స్ నిర్వహించడం జరుగుతుందన్నారు. శిక్షణ కోసం అవసరమైన ప్రొజెక్టర్లు, బోర్డులు తదితర అన్ని పరికరాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. భూభారతి చట్టం అమలులో సర్వేయర్ల పాత్ర కీలకమని కాబట్టి శిక్షణ తరగతులలో అభ్యర్థులకు భూభారతి చట్టంపై పూర్తి అవగాహన కల్పించాలన్నారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట ఉమ్మడి ఖమ్మం జిల్లా మైనింగ్ కళాశాలల ఏడి శ్రీనివాస్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ డి.శ్రీనివాస్, మైనింగ్ కళాశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేట మండల టిడిపి అధ్యక్షుడిగా ఎండి వలీ పాషా..





దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) - మండల తెలుగుదేశం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మందలపల్లి లోని చౌదరి వెల్ఫేర్ అసోసియేషన్ బిల్డింగ్ లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కన్వీనర్ కట్రం స్వామి దొర ఆధ్వర్యంలో నిర్వహించని కార్యక్రమంలో జిల్లా పార్టీ కన్వీనర్ వాసిరెడ్డి రామనాథం, నియోజకవర్గ ఎన్నికల బాధ్యులు చెరుకూరి చలపతిరావు ముఖ్య అతిథులుగా పాల్గొని పలు కీలక అంశాలపై చర్చ నిర్వహించారు. ఈ క్రమంలోనే మండల సభ్యత్వాల విజయవంతం పై వారు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ దిశలోనే నూతన మండల కమిటీ ఎన్నిక నిర్వహించారు ఈ ఎన్నికలో భాగంగా మండల కమిటీ అధ్యక్షుడిగా ఎండి వలిపాషా, ప్రధాన కార్యదర్శిగా పల్లెల గాంధీ, ఉపాధ్యక్షుడిగా రాయల సూరిబాబు, కార్యనిర్వాహక కార్యదర్శిగా కొండపల్లి కృష్ణమూర్తి, డాక్టర్ రాము, బంధం శ్రీనివాసరావు, కార్యదర్శులుగా వెంపటి చెన్నారావు, కోశాధికారిగా ఊకే కుమారి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గద్దిపాటి సత్యం, పారుపల్లి వీరభద్రం, మట్టా స్టాలిన్, ములకలపాటి ప్రసాద్, మాదాల శేషగిరిరావు, రాయల పుల్లారావు, చారుమళ్ళ శ్రీను, బాల శ్రీనివాసరావు, దొండపాటి చెన్నారావు, కందిమల్ల శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, చిర్రా ధర్మారావు, చక్రపు ప్రసాదు, మధుసూదన రావు, సరాల శెట్టి చెన్నారావు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకోవాలి

### ప్రతి ఒక్కరూ ఆరోగ్య, జీవిత బీమా చేయించుకోవాలి

### రీజనల్ మేనేజర్ నాగరాజు



బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్) - కుటుంబ సభ్యుల భవిష్యత్తును దృష్టిలో ఉంచు కోవాలని,ప్రతి ఒక్కరూ ఆరోగ్య, జీవిత బీమా చేయించుకోవాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ నాగరాజు అన్నారు. బూర్గం పాడు మండల పరిధిలోని నాగినేనిప్రోలు రెడ్డి పాలెం గ్రామంలో గురువారం తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌లో బాధిత కుటుంబ సభ్యులకు ప్రమాద బీమా, సహజ మరణాలకు సంబంధించిన తొమ్మిది మంది బాధిత కుటుంబ సభ్యులకు నామినీలకు రూ 36లక్షల 40వేలు చెక్ లు అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ నాగరాజు మాట్లాడుతూ కుటుంబ సభ్యుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొ ని ప్రతి ఒక్కరూ ఆరోగ్య, జీవిత బీమా చేయించు కోవాలని సూచించారు. ఈ కార్య క్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ నాగరాజు, ఎఫ్ఐసి సునీల్ కుమార్, భద్రాచలం హబ్ మేనేజర్ రమేష్ రెడ్డి, నాగినేనిప్రోలు బ్రాంచ్ మేనేజర్ రాచబంటి నరేష్, నాగినేనిప్రోలు బ్రాంచ్ సిబ్బంది బి. ఉదయ్ కుమార్, సిహెచ్. రామకృష్ణ, ఎమ్ సాయి కృష్ణ, పాషా, ఐకెపి డిపార్ట్మెంట్ ఏపీఎం నాగార్జున, కమిటీ కో-ఆర్డి నేటర్ తులసి, ఎస్బిఐ జనరల్ బిజినెస్ డెవల ప్మెంట్ మేనేజర్ కె.నాగేంద్ర బాబు,ఎస్బిఐ లైఫ్ బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్ బి.నందు, వాలంటరీ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సొసైటీ కౌన్సిలర్ డి. గ్రేస్ప, డి లక్ష్మణ్ పాల్గొన్నారు.

## జిలుగులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు






అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) : మనండలపరిధిలోని నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో, జీలుగు విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని సహకార సంఘం అధ్యక్షుడు తుక్కనికి మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన కార్యక్రమ నిర్వహించారు. ఈ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన రైతుల ఉద్దేశించి మాట్లాడుతూ జిలుగులు ప్రతి రైతు వినియోగించు కోవాలని, పచ్చిరొట్ట పెరగడం వల్ల రైతుకు కలుపు లేకుండా చేస్తుందని అంతేకాకుండా పంట దిగుబడి వస్తుందన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతీ ప్రభుత్వం అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు సంక్షేమ ప్రభుత్వం అని తెలిపారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ఒక్క తెలంగాణ రాష్ట్రం లోనే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర మంత్రులు పొంగినేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో రైతు సోదరులకు అద్భుతమైన పథకాలు అందిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ తాతారావు, సొసైటీ చైర్మన్ మధుసూదనరెడ్డి, ఏఓ చటార్జి ,ఏఈఓ రమాదేవి,సిఈఓఏఓ వెంకట్, సహకార సంఘ సిబ్బందికాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కనీస సామర్థ్యాలు సాధించేలా బోధన చెయ్యాలి..ఎంఈవో

సింగరేణి సూర్య మేజర్ న్యూస్



సింగరేణి(కారేపల్లి మే 22) విద్యార్థులు కనీస సామర్థ్యాలు సాధించేలా బోధన సాగించాలని ఎంఈవో డీ.జయరాజు అన్నారు. బాష, గణిత, కనీస సామర్థ్యాల సాధన పై మండల స్థాయి ఎస్‌జీటీ, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం, డీఎస్సీ–2008 ఉపాధ్యాయులకు ఐదు రోజుల శిక్షణ తరగతులు సింగరేణి మోడల్ స్కూల్‌లో నిర్వహిస్తున్నారు.గురువారం మూడోవ రోజు శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంఈవో, కోర్స్ డైరక్టర్ జయరాజ్ మాట్లాడుతూ విద్యాభోధనలో వ్యూహాలు అనుసరిస్తూ ఎఫ్ఎల్ఎన్ లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. పాఠశాల స్థాయిలో విద్యార్థులు కనీస సామర్థ్యాలు, గుణాత్మక విద్యను అందించటానికి టీఎల్ఎం, గ్రంథాలయం ను వినియోగించుకోవాలన్నారు. పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ లు నిర్వహించి పాఠశాల నిర్వాహణలో, విద్యార్థుల నమోదుకు తగు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ శిక్షణ కార్యక్రమంలం మండల రిసోర్స్ పర్సన్లు బీ.శ్యామ్‌లాల్, ఎల్.లక్ష్మణ్, బీ.శ్రీను, బీ.రామకోటి, జాకీర్, కే.బాలాజీ, మోహన్, బీ.వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## పట్టువీడని విక్రమార్కుడు

-విద్యార్థి చెవుల రఘునాథ్

-రఘునాథ్ ను అభినందించిన గాయత్రి కోచింగ్ సెంటర్ నిర్వాహకులు గురుకుల ఈశ్వరరావు

కల్లూరు సూర్య టౌన్ న్యూస్ మే 22 :



దేశవ్యాప్తంగా ఏప్రిల్ 5 వ తారీఖున నిర్వహించిన ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో మున్సిపాలిటీ కేంద్రంలో అంబేద్కర్ నగర్ కి చెందిన చెవుల నరేష్, భూలక్ష్మి దంపతుల కుమారుడు చిరంజీవి చెవుల రఘునాథ్ కు ఆల్ ఇండియా సైనిక్ ప్రవేశ పరీక్షలో 154 మార్కులు సాధించి అందులో భాగంగా విజయనగరం కోరుకొండ ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ కు అర్హత పరీక్షకు ఎంపిక అయినందుకు గాయత్రి కోచింగ్ సెంటర్ నిర్వాహకులు గునుకుల ఈశ్వరరావు విద్యార్థికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. తమ కుమారుడు అర్హత సాధించడం పట్ల కోచింగ్ సెంటర్ నిర్వాహకులకు రఘునాథ్ తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలియజేశారు. సైనిక్ స్కూల్ ఫలితాల్లో అర్హత పరీక్షకి అర్హత సాధించడంతో మండల ప్రజలు, స్థానిక అంబేద్కర్ వాసులు రఘునాథకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## హనుమాన్ జయంతి వేడుక లో పాల్గొన్న నాయకులు

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్



మండలం లోని వివిధ గ్రామాలలో గురువారం హనుమాన్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండలం లోని చెరువ మాధారం లో ఆంజనే యస్వామి విగ్రహం వద్ద పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య,అమరగాని యల్లయ్య, మరికంటి రేణుబాబు,పెడల్లి సిద్దయ్య పాల్గొన్నారు.కొత్తకొత్తూరు దేవాల యంలో యాగం నిర్వహించారు.పూజారి పంతంగి పవన కుమార్ శర్మ,మాజీ సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ పాల్గొన్నారు. కోరట్లగూడెం లో దేవాలయం లో బచ్చలకూరి నాగరాజు, దేగల మమత,సుబ్బయ్య, శంభయ్య,మార్తి కోటి, కణతాల గోవిందరావు, ఉపేందర్,కణతాల లీలావతి,దేగల నరసింహారావు లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రం లో బైరాగి గుట్ట వద్ద అన్నదాన కార్యక్రమం ను నిర్వహించారు. వంగవీటి నాగేశ్వరరావు,వేల్పుల గోపీనాథ్,కసుమర్లపూడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు జీవనాడి కాళేశ్వరం,ఇది దేశానికే గర్వకారణం

-రైతన్నల కడగండ్లు తీర్చిన కాళేశ్వరం

-రాజకీయ కక్షతోనే కేసీఆర్ పై కుట్రలు,-మాజీ ఎంపీ నామ



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):

కాళేశ్వరం ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల సాగునీటి పథకమని, దీని నిర్మాణంలో అక్రమాలు జరిగాయనే నిందారోపణలతో మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ కు నోటీసులు జారీ చేయడం రాజకీయ కక్ష సాధింపులో భాగమేనని బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు అన్నారు. దేశానికి గర్వకారణంగా, తెలంగాణ రాష్ట్రానికి జీవనాడిగా నిలిచిన ఈ ప్రాజెక్టు లక్షల ఎకరాల బీడు భూములకు సాగునీరందించి వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడమే కాక ప్రజల దాహార్తి తీర్చిన ప్రాజెక్ట్ కాళేశ్వరం అని నామ వివరించారు. కేసీఆర్ దూరదృష్టితో నిర్మించిన కాళేశ్వరం ఎత్తిపోతల పథకం కేంద్ర ప్రభుత్వం నుండి అన్ని అనుమతులు సాధించి భారత దేశ నీటి పారుదల రంగంలో సరికొత్త రికార్డులు సృష్టించిందన్నారు. దీని వల్ల భూగర్భ జలాలు పెరగడంతో రైతులు మూడు పంటలు సాగుచేసే స్థితికి చేరుకున్నారన్నారు. ఈ ప్రాజెక్టు విశిష్టత గురించి తాను పలుమార్లు 17వ లోక్ సభ లో మాట్లాడటం జరిగిందని, దీనికి జాతీయ హోదా కల్పించి నిధులు కేటాయించాల్సిన అవరసం గురించి వివరించానని ఒక ప్రకటనలో నాగేశ్వరరావు పేర్కొన్నారు. దేశం లో నీటి కొరత రాకుండా నదుల అనుసం ధానం విషయంలో జాతీయ స్థాయిలో ఒక విధానాన్ని తీసుకురావాలని తాను కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన విషయాన్ని ఈ సందర్భంగా నామ గుర్తు చేశారు. రైతన్నల కడగండ్లు తీర్చిన కాళేశ్వరం ప్రాజెక్ట్ సృష్టికర్త కేసీఆర్ పాలనలో రాష్ట్రం సాధించిన అభివృద్ధిని తక్కువచేసే ప్రయత్నాలు, కుట్రలను ప్రజలు ఏ మాత్రం అంగీకరించరని ఆయన స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఇప్పుడు, ఇక ముందు కూడా తెలంగాణ రాష్ట్రానికి, ప్రజలకు గర్వ కారణంగా నిలుస్తుందని నామ నాగేశ్వరరావు వివరించారు.

## విలువలతో కూడిన రాజకీయాలు వెంకటరెడ్డి సొంతం..

– వెంకట్ రెడ్డి వర్ధంతి సభలో కాంగ్రెస్ నాయకులు

కామేపల్లి సూర్య మేజర్ న్యూస్



దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రివర్యులు రామ్ రెడ్డి వెంకట్ రెడ్డి 81 వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలవేసి కేక్ కట్ చేసి పండ్లు మిఠాయిలు పంపిణీ చేశారు సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా పేదలపాలి పెన్నిధిగా పేరు తెచ్చుకొని నమ్మిన కాంగ్రెస్ పార్టీలో ఎన్ని ఇబ్బందులు వచ్చినా పార్టీని వదలకుండా తుది శ్వాస వరకు కాంగ్రెస్ పార్టీలో సేవ చేశారని నమ్మిన కాంగ్రెస్ కార్యకర్తలు ను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చారని ఈ సందర్భంగా పేర్కొన్నారు పార్టీలకతీతంగా అందరి అభిమాన నాయకుడిగా పేరు తెచ్చుకున్నారని గిరిజన తండాలలో లంబాడ వెంకన్నగా పేరుపొంది ఈ జిల్లాలో గతకాంగ్రెస్ ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలు పేదలకు అందే విధంగా కృషి చేశారని పోడు పట్టాలు ఇప్పించడమే కాకుండా ఇందిరమ్మ ఆదర్శ గ్రామాలలో అనేక మౌలిక సదుపాయాలు కల్పించారని ఈ సందర్భంగా పేర్కొన్నారు ప్రతి ఒక్కరు కూడా వారి ఆశయ సాధనకు కృషి చేయాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి మాజీ ఎంపిటిసి సభ్యులు రాంరెడ్డి జగన్నాథరెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్ చౌదరినల్లమోతు లక్ష్మయ్య నాయకులు దేవుళ్ళ రామకృష్ణ ఇల్లందుమార్కెట్ కమిటీ డైరెక్టర్ మా లోతు భావు సింగ్ నల్లమోతు వెంకట నరసయ్య బొడ్డు లక్ష్మీనారాయణ కోల వెంకటేశ్వర్లు, గండు సాగర్, తోటకూరి శ్రీను, కమటం వెంకటేశ్వర్లు, దేవుళ్ళ కోటేశ్వరరావు, మేకల అశోక్, ఎరుకల రమేష్, బొందల వెంకట్, ప్రభుదాస్, శంసు, సంపత్, భాను ప్రకాష్, బలరాం గాడి పల్లి రవి, రేగల శ్రీరామ్, ఇమామ్ తదితరుపాల్గొన్నారు

## కూసుమంచి మండలంలో 18 కుటుంబాలకు పొంగులేటి ఆత్మీయ భరోసా

-కుటుంబ సభ్యులకు అందజేసిన క్యాంప్ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి.



కూసుమంచి సూర్య మేజర్ న్యూస్..

మృతుల కుటుంబాలకు ఆర్థిక చేయూతను అందించేందుకు రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పొంగులేటి ఆత్మీయ భరోసా ను కూసుమంచి మండలంలోని 12 గ్రామాల్లో 18 కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం అందజేశారు. ఇటీవలే పలు కారణాలతో చనిపోయిన వ్యక్తుల కుటుంబాలను ఆదుకునేందుకు గాను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రతి కుటుంబానికి రూ.10వేల చొప్పున ఆర్థిక సహాయం చేస్తానని ప్రకటించగా, ఆ తరువాత నుంచి మొత్తం 18 మంది మృతి చెందారు. మండలంలో గట్టుసింగారం 1, కూసుమంచి 2, జీళ్ళచెర్వు1గురువాయిగూడెం 2, మల్లేపల్లి 1, కోక్య తండ 2,జక్కేపల్లి 1, హీరామన్ తండా 1, నాయకన్ గూడెం1, పోచారం 3, దుబ్బ తండ 1, మంగళ్ తండా 2,మొత్తం12 గ్రామాల్లో 18 కుటుంబాలకు కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అండగా నిలుస్తారని అన్నారు. చనిపోయిన వ్యక్తులకు ప్రగాడ సంతాపం తెలిపారు. వారి కుటుంబాలకు సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మట్టె గురవయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వడ్తియా సెట్రామ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులుమహ్మద్ హాఫీజుద్దీన్, కూసుమంచి గ్రామం మాజీ ఎంపీటీసీ మాదాసు. ఉపేందర్,రామ సహాయం వెంకట్ రెడ్డి,బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, బజ్జూరి. వెంకటరెడ్డి,ఎడవల్లి ముత్తయ్య, రమేష్ రెడి , కంచర్ల సుధీర్ రెడ్డి,లింగారెడ్డి, భీష్మ చారి, వీరన్న, గంగన్న,చెన్ను వెంకటరమణ, అయిత గాని నాగేశ్వరరావు, మొక్క ఉపేందర్, జర్పుల. శ్రీనివాస్ , చాట్ల. సత్యనారాయణ, నెల్లూరి వీరభద్రం, వీరారెడ్డి, మునిగంటి రాములు, వాక. సుధారాణి, వీరభద్రం, గోవిందు, చందర్, పాండ్యా, మాజీ సర్పంచ్ శ్రీను,ఎండీ.అహ్మద్ అలీ, జనార్ధన్ గౌడ్, కొండా మహిపాల్, తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్

-జిల్లా అధ్యక్షుడు గా మారగాని లక్ష్మినారాయణ

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్





ప్రత్యేక విద్య ఉపాధ్యాయుల సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు గా మారగాని లక్ష్మినారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన అసోసియేషన్ జిల్లా కమిటీ సమావేశంలో నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడుగా మారగాని లక్ష్మినారాయణ ప్రధాన కార్యదర్శి గా కె.శ్రావణి నాయుడు, కోశాధికారి గా వై.సూరయ్య, ఉపాధ్యాక్షులు గా.వీ. వీరన్న, సంయుక్త కార్యదర్శి గా పి.నరేష్,గౌరవ సలహాదారులు గా నరేష్, కృష్ణయ్య, మహేష్,చంద్రావతి,రాష్ట్ర కమిటీ సభ్యులు గా యం. శివకుమార్,రవికుమార్ లు ఏక్రగీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మారగాని లక్ష్మినారాయణ మాట్లాడుతూ...ప్రత్యేక ఉపాధ్యాయలకు ప్రభుత్వం నుంచి రావాల్సిన సదుపాయాలను,హక్కుల సాధన కై కృషి చేసామని పేర్కొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ పథకంతో నెరవేరనున్న పేదవాడి చిరకాల వాంఛ



**-రాష్ట్రంలో భూ భారతితో భూ సమస్యలకు పరిష్కారం..**
**-పల్లెల్లో రెవిన్యూ అధికారులు నియామకం..**
**-సింగరేణిలో రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి మే 22) తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ పథకంతో పేదవాడి చిరకాల వాంఛ నెరవేరబోతుందని రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం కారేపల్లి మండలంలో పర్యటించిన ఆయన ఇమ్మడి తిరుపతిరావు ఇంట్లో జరిగిన విలేకరులతో సమావేశంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్‌తో కలిసి మాట్లాడారు. ఇందిరమ్మ మొదటి విడుతగా నియోజవర్గానికి 3500 ఇండ్ల చొప్పున రాష్ట్రంలో 4.50లక్షల ఇండ్లు మంజూరు అయ్యాయన్నారు. ఇందిరమ్మ ఇండ్ల అర్హుల తుది జాబితా ఈనెలాఖరుకు ఫైనల్ అవుతుందన్నారు. నాల్గేండ్లలో 20 లక్షలు ఇండ్లు కట్టనున్నామని తెలిపారు. ప్రతి పేదవాడికి ఇల్లు అందుతుందని ఆత్రుత పడాల్సిన అవసరం లేదన్నారు. ఇల్లు కట్టుకుంటున్న వారికి ప్రతి సోమవారం బిల్లులు అప్ చేయటం పైకం పడటం జరుగుతుందన్నారు. జూన్ 2న వేయి ఇండ్ల గృహప్రవేశాలు చేయనున్నట్లు తెలిపారు. భూ భారతితో రైతుకు తమ కష్టార్జితంపై భరోసా కల్గనుందన్నారు. జూన్ 2 నుండి రాష్ట్రంలో పైలట్ ప్రాజెక్టు ఎంపికైన గ్రామాలు మినహా మిగతా రెవిన్యూ గ్రామాలలో పేరుకపోయిన రెవిన్యూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తహసీల్దార్ల ఆధ్వర్యంలో సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థలు రద్దు చేసిందని, నేడు ప్రజల కోరిక మేరకు గ్రామాల్లో రెవిన్యూ అధికారులకు నియమిస్తున్నట్లు తెలిపారు. భూ సర్వేకు రాష్ట్రంలో 6వేల మంది లైసెన్డ్ ట్రైన్డ్ సర్వేయర్లను నియమించే కార్యక్రమాన్నిచేపట్టామని దానికి 11వేల మంది దరఖాస్తులు చేసుకున్నట్లు మంత్రి తెలిపారు. వీరికి ఈనెల 26 నుండి 60 రోజుల పాటు శిక్షణ ఇవ్వటం జరుగుతుందన్నారు. వీరితో పాటు ప్రభుత్వ పక్షాన వేయి మంది సర్వేయర్లును నియామక ప్రక్రియ చేపట్టుతున్నట్లు తెలిపారు. రైతుకు నష్టం లేకుండా తడిసిన ధాన్యంను కొనుగోలు చేస్తామని మంత్రి రైతులకు భరోసా ఇచ్చారు.

**ఆశీర్వాదాలు, పరామర్శలు**



కారేపల్లి మండలం చీమ్లాతండాలో రైతు బంధు మాజీ కన్వీనర్ గుగులోత్ శ్రీను కుమారుడు గుగులోత్ వినోద్‌ప్రియాంకల వివాహ వేడుకకు హాజరైన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్‌లు నూతనవధువరులను ఆశీర్వదించారు. కారేపల్లిలో నాంచరమ్మ మానవరాలు వివాహవేడుకలో పాల్గొని నూతన దుస్తులను అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న తెలంగాణ ఉద్యమకారుడు సాధిక్ అలీ ని పరామర్శించారు. దుబ్బతండా గ్రామపంచాయతీ సర్పంచ్ భద్రి భర్త గుగులోత్ అమర్ సింగ్ ఇటీవల మృతి చెందటంతో ఆ కుటుంబాన్ని పరామర్శించారు. కుమారుడు గుగులోత్ సంతోష్ కు సానుభూతిని తెలిపారు. ఈకార్యక్రమాలలో మార్క్‌ఫెడ్ మా జీ ఉపాధ్యక్షులు బిర్ర రాజశేఖర్, బానోత్ విజయబాయి, ఇమ్మడి తిరుపతిరావు, గుగులోత్ శ్రీను, ఇమ్మడి రమాదేవి పాల్గొన్నారు.

## జై వాయుపుత్ర.... జై వాయుసేన...

### -దైవభక్తితో పాటు దేశభక్తి

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**





జై వాయుసేన జై వాయుపుత్ర దైవం భక్తితో పాటు దేశభక్తిని చాటారు పెనుబల్లి మండల శ్రీరామ భక్తులు. పెనుబల్లి మండల ంలోని వియ్యం బంజర గ్రామంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో హను మాన్ జయంతి సందర్భంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఇటీవల ఇండి యన్ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ ఘన విజయం సాధించడం పట్ల భారత దేశ రక్షణ దళానికి మద్దతుగా బైక్ ర్యాలీని నిర్వహించారు. చూసి రమ్మంటే కాల్చి వచ్చే విధంగా ఆంజనేయుని లంకా దహనం చేసినట్లుగా భారతదేశ వాయిసేన వీర నారీమణులు వాయు పుత్రికలు వ్యోమిక సింగ్, సోఫియా ఖురేషిలు పాకిస్తాన్ భూభాగంలోకి వెళ్లి ఉగ్రవాదులను మట్టి పెట్టి విజయవంతంగా చేయడం పట్ల సంతోషిభావం తగ్గిస్తూ వాయు పుత్రుడు వాయు పుత్రికల చిత్రపటాలతో వియ్యం బంజర్ నాలుగు రోడ్లలో శ్రీరామ భక్తులు బైక్ ర్యాలీ నిర్వహించి జేజేలు పలికి జై వాయుపుత్ర జై వాయుసేన నినాదాలతో హోరెత్తించారు.

## కన్నుల పండుగగా పవన సుతుని దర్శనం

### - హనుమాన్ జయంతి ఉత్సవాలు., భారీగా తరలివచ్చిన భక్తజనం

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**







హనుమాన్ జయంతి ఉత్సవాలను పెనుబల్లి మండలంలో అంగరంగ వైభోగంగా భక్తులకు కన్నుల పండుగగా నిర్వహించారు. పెనుబల్లి గ్రామంలోని శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో వీఎం బంజర్ గ్రామం లోని అభయాంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని తెల్లవారుజాము నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 6 గంటల నుండి సుప్రభాత సేవ మంగళ తోరణం, విశ్వక్సేన పూజ, వాసుదేవ పుణ్యాహవచనం, హనుమాన్ రక్ష కంకణం, 108 బిందెలతో జలాభిషేకం, హనుమాన్ చాలీసా సహస్రనామా ర్చణలు, మహా నివేదనలతో మంత్రపుష్ప పూజ తీర్థప్రసాద వితరణలతో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అనంతరం భక్తులకు మహా అన్నదాన ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. వేలాదిగా భక్తులు తరలి వచ్చి అంజనీ పుత్రుడు, శ్రీరామ బంటు, పవన పుత్రుడు, బజరంగబలి, కేసరి నందనుడు, శ్రీరామదూత, వీర హనుమాన్, అభయ ఆంజనేయ స్వామి దివ్య మంగళ రూపాన్ని కనులారా దర్శించి అర్చనలతో తీర్థప్రసాదాలను స్వీకరించారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ సభ్యులు అన్ని రకాల ఏర్పాట్లను చేశారు.

## భూ భారతి చట్టంతో ప్రజల భూ సమస్యలు పరిష్కారం..



**-రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి.**
**-కలెక్టరేట్ లో మీడియా సమావేశం నిర్వహించిన మంత్రి పొంగులేటి.**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ప్రభుత్వం భూ భారతి, ఇందిరమ్మ ఇండ్లు అంశాలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని, ప్రజల సమస్యల పరిష్కారం దిశగా చర్యలు చేపట్టిందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ధరణి చట్టాన్ని ప్రక్షాళన చేసి, ప్రజలు మెచ్చే విధంగా భూ భారతి చట్టాన్ని తెచ్చామన్నారు. చట్టం విధి విధానాలపై ప్రజల్లో అవగాహన కు మండల కేంద్రాల్లో అవగాహన సదస్సులు చేపట్టినట్లు, రాష్ట్రంలోని 33 జిల్లాలకు గాను 29 జిల్లాల్లో ప్రత్యక్షంగా తాను పర్యటించినట్లు తెలిపారు. ఏ గ్రామం, ఏ ప్రాంతానికి వెళ్లిన ప్రజలు ధరణితో ఎన్ని ఇబ్బందులు పడ్డారో చూశానని అన్నారు. అన్ని ప్రాంతాల ప్రజలు, ఆసాములు భూ భారతి చట్టంపై సంతోషం వెలిబుచ్చారన్నారు. అన్ని జిల్లాల కలెక్టర్ల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకున్నామన్నారు. జిల్లాలోని నేలకొండపల్లి మండలాన్ని పైలట్ మండలంగా ఎంపిక చేసి, అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, దాదాపు 3200 దరఖాస్తులు స్వీకరించామన్నారు. దరఖాస్తుల్లో 50 శాతానికి పైగా సాదా బైనామ కి సంబంధించి ఉన్నాయని, కోర్ట్ లో సాదా బైనామ కి సంబంధించి కేస్ వెకేట్ కాగానే పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. జూన్ 2 నాటికి మొదటి విడత పైలట్ మండలాల అన్ని సమస్యలు, రెండో విడత 28 మండలాల్లో సత్వర పరిష్కార సమస్యలన్నీ పరిష్కరిస్తామన్నారు. సాగుయోగ్యమైన అసైన్డ్ భూముల్లో ఉన్న కడు పేదవారికి పట్టాలు ఇస్తామన్నారు. జూన్ 3 నుండి 20 వరకు భూ భారతిచట్టం ద్వారా రెవెన్యూ సమస్యలు పరిష్కరించేందుకు అధికార యంత్రాంగం గ్రామాలకు వస్తుందన్నారు. ప్రతి భూ సమస్య పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధి తో పనిచేస్తారన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడతలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం పేదవారికి ఇస్తుందని మంత్రి తెలిపారు. అందులో 1.95 లక్షల లబ్ధిదారులను ఇప్పటికే ఫైనల్ చేశామన్నారు. మిగతా 2.55 లక్షల లబ్ధిదారులను ఈ నెలాఖరుకు ఫైనల్ చేస్తామన్నారు. రాష్ట్రంలోని 9800 చెంచు, చెంచు ఉపకులాల కుటుంబాలన్నింటికి పూర్తిగా ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తామన్నారు. ఐటీడీఏ ప్రాంతాల్లోని గిరిజనులకు అదనంగా మరో 10 వేల ఇండ్లు ఇస్తామన్నారు. పైలట్ గా ప్రతి మండలం నుండి ఒక్కో గ్రామాన్ని ఎంపిక చేసి, 8 వేల ఇండ్లు నిర్మాణాలు జరుగుతున్నట్లు తెలిపారు. ఇండ్లు ప్రారంభించిన వారికి మొదటి విడత పేమెంట్ అందజేశామన్నారు. ప్రతి సోమవారం పేమెంట్ చేపడుతున్నట్లు తెలిపారు. జూన్ 2 న కనీసం వేయి ఇండ్లు నిర్మాణం పూర్తి చేసి, ప్రారంభోత్సవం చేయడానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. రాబోయే 3-4 సంవత్సరాల్లో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. అర్హులైన ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామన్నారు. లైసెన్స్ సర్వేయర్లకు నోటిఫికేషన్ ఇస్తే, రాష్ట్ర వ్యాప్తంగా 10 వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయన్నారు. 50 పనిదినాల్లో వీరికి శిక్షణ ఇచ్చి, అనంతరం పరీక్ష పెట్టి, ఉత్తీర్ణత పొందిన వారిని లైసెన్స్ సర్వేయర్ గా గుర్తిస్తామన్నారు. ఖమ్మం జిల్లాలో 458 లైసెన్స్ సర్వేయర్ కి దరఖాస్తు చేశారన్నారు. ఇతర రాష్ట్రాల్లో అధ్యయనం చేసి, నిరుద్యోగ యువతకు ప్రతి నెల ఆదాయం వచ్చే విధంగా కార్యాచరణ చేస్తామన్నారు.ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమిస్తామని మంత్రి తెలిపారు. గతంలో వీఆర్వో, వీఆర్ఏ లుగా పనిచేసిన వారి నుండి అప్షన్లు తీసికొని, వారికి ఈ నెల 27న పరీక్ష నిర్వహించి, ఉత్తీర్ణత పొందిన వారిని గ్రామ రెవెన్యూ అధికారిగా నియమిస్తామన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకున్నా, వచ్చిన ఆదాయంతో అప్పులు కడుతూ, అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. కాస్త ఆలస్యమైన ఇచ్చిన మాట ప్రకారం ప్రతి హామీని అమలు చేస్తామని మంత్రి తెలిపారు.

# ఆర్ఎంపీల చట్టబద్ధత అంశాన్ని మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకువెళతా..



## –తుంబూరి దయాకర్ రెడ్డి..

**ఖమ్మం రోరల్ సూర్య మెజార్ న్యూస్ :**

గ్రామీణ క్షేత్రాలలో వైద్యం చేసే ఆర్ఎంపి లకు ప్రభుత్వం చట్టబద్ధత కల్పించే అంశాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్చార్జి తుంబూరి దయాకర్ రెడ్డి అన్నారు. గురువారం టిటిడిసి భవనంలో తెలంగాణ మైనారిటి గ్రామీణ వైద్యుల సంఘం 11వ మహాసభ సంఘం జిల్లా అధ్యక్షుడు షేక్ . హసన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గ్రామీణ వైద్యుల గుర్తింపుకు , చట్టబద్ధతకు కృషి చేశారని కొనియాడారు. ఆయన హయంలో ఆర్ఎంపీలకు వృత్తిపర శిక్షణ కల్పించడంతో పాటు వారికి సర్టిఫికెట్ల ను కూడా జారీ చేశారని తెలిపారు. గత కొన్ని సంవత్స రాలుగా ఈ ప్రక్రియ ఆగిపోయిన కారణంగా ఆర్ఎంపీలకు తీవ్రమైన నష్టాన్ని , సమస్యలను కలగజేసింది అని పేర్కొన్నారు. శిక్షణ ఆధారంగా లేకుంటే అనుభవపరంగా ఆర్ఎంపీలకు ఏ విధంగా చట్టబద్ధత కల్పిస్తారో ? తెలియదు గానీ ఆర్ఎంపీలకు మాత్రం తప్పనిసరిగా వృత్తిపర రక్షణకు చట్టబద్ధత అవసరమన్నారు. భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు ఎదురైనా వాటిని చట్టబద్ధత తో ఎదుర్కోవచ్చని తెలిపారు. ఇంజక్షన్లు , మాత్రలు ఎవరో తయారు చేస్తే వాటిని ఆర్ఎంపీలు ఇస్తే , ఒకవేళ జరిగే ప్రమాదంలో ఆర్ఎంపీలకు బాధ్యులు చేయడం సమంజసం కాదన్నారు. ఆర్ఎంపీలు సమిష్టిగా తమ సమస్యల పై ఉద్యమాలు చేయాలని , అందుకు తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయని స్పష్టం చేశారు. ఆర్ఎంపీలు చాలా కాలం నుండి కోరుతున్న సంఘం కార్యాలయం ఏర్పాటు పనిని త్వరలో పూర్తయ్యేటట్టు సహకారం చేస్తామన్నారు. ఆర్ఎంపి లకు వీటితోపాటు ఇంకా చాలా సమస్యలు ఉన్నాయని వాటిని కూడా ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రముఖ సామాజిక వేత్త స్పర్శ భాస్కర్ , రాజ్యాంగ పరిరక్షణ వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ లు ప్రసంగిస్తూ గ్రామీణ ప్రాంతాలలో వైద్యం చేసే ఆర్ఎంపీల సమస్యల సాధనకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు. తొలుత పహల్గాం ఘటనలో మృతి చెందిన అమాయక పర్యాటకులకు , మురళి నాయక్ కు సంతాపం ప్రకటిస్తూ , రెండు నిమిషాల పాటు మౌనం పాటించి , శ్రద్ధాంజలి ఘటించారు. ఈ మహాసభలో జిల్లా గౌరవ అధ్యక్షులు షేక్. హసన్ (నేరడ ) , వ్యవస్థాపక అధ్యక్షులు షేక్. నజిరుద్దీన్ , జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్. జానీ మియా , జిల్లా కోశాధికారి షేక్ బాబు సాహెబ్ లు ప్రసంగాలు చేయగా నాయకులు షేక్. ఖాసిం, షేక్. చాంద్ పాషా ,షేక్. ఆ షా, షేక్ .మొహమ్మద్ సాహెబ్, షేక్. అమీర్ , షేక్ జానీ ( శ్రీరామ్ గిరి ) , షేక్. జానీ మియా ( మధిర), షేక్. రంజాన్ పాషా( పాలేరు ) , షేక్. మౌలానా (భద్రాచలం ) , షేక్. అఖిల్ అహ్మద్ (ఇల్లందు) , షేక్. పాషా ( ఇల్లందు ), షేక్. అజిముద్దీన్ ( పాల్వంచ ) , షేక్. మన్సూర్ అలీ , షేక్ నబి , షేక్, రబ్బాని , షేక్. అలీ , ఎండి. మహిముద్ (గుండాల ), షేక్. అహ్మద్ పాషా ,షేక్.వలి (సత్తుపల్లి ), షేక్. నభి, షేక్ .బాజీ , షేక్. ఇమామ్, షేక్ .బషీర్, అఖిల్, సలాం, సిరాజుద్దీన్ , ఎండి. యాకుబ అలీ ,మౌలానా ఖాన్ , షేక్ .గౌస్ , పాషా , షేక్ .సుభాని, షేక్. గౌస్, షేక్. నాగుల్ మీరా, షేక్. సైదా ,నాగుల్ మీరా ,సుల్తాన్ బాబా ,సర్దార్ బహదూర్ ఖాన్, బాజీ, ముజిబుల్ రెహమాన్ ,వలి ,రెహమాన్, జానీ ,మహమ్మద్ జానీ, షేక్ .అబ్దుల్ కరీం, షేక్. హబీబ్, షేక్. సోందుమియా, షేక్. అహ్మద్, ఖాజా మియా, మోహినియా జానీ మియా ఎండి ఖాసీం ఎండి .హమీద్ అలీ, ఎండి. రహీం, ఖదీర్, శంషుద్దీన్ , షేక్. అలీ , హుస్సేన్ పాషా, ఎండి. ఖాజా, ఎండి .మౌలానా ,అన్వర్ పాషా ,చాంద్ పాషా, నయీమ్ ,ఉమర్, ఎండి. అబ్దుల్ ఖాదర్, జిలాని, ఎండి. అఫ్జల్ , ఉస్మాన్ పాషా ,మస్తాన్ పాషా ,రంజాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీ ధరలకే ఎరువులు, విత్తనాలను విక్రయించాలి

**– ఈపీఓఎస్ మిషన్ల ద్వారా అమ్మకాలు**

**– జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ధనసిరి పుల్లయ్య**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



పెనుబల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక నందు వేంసూర్, సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ మండలాల ఎరువులు డీలర్ లకు ఎరువులు అమ్మకాలను ఈ పి ఒ స్ మెషిన్ ద్వారా జరిపేందుకు నూతన ఈ పి ఒ స్ మిషన్లను ఎన్ ఎఫ్ ఎల్ కంపెనీ ప్రతినిధులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి ధనసిరి పుల్లయ్య హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానకాలంలో ఎమ్మార్పీ ధరలకు విత్తనాలు, ఎరువులు ధరలకే విక్రయించాలని తెలిపారు. రైతులకు అనువుగా ఉన్న విత్తనాల రకాలను అందుబాటులో ఉంచాలని కోరారు. ఎరువులు అమ్మకాలు ఇపిఓఎస్ మెషిన్ ద్వారా జరపాలని ఆదేశించారు. రైతు ఆధార్ కార్డు లేకుండా ఎరువులు అమ్మకాలు చేయవద్దని సూచించారు. వానకాలం లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా నిబంధనలు పాటించాలని అన్నారు. లేని పక్షంలో వ్యవసాయ అధికారులు తీసుకొనే చర్యలకు బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వి. శ్రీనివాస రెడ్డి, సహాయ వ్యవసాయ సంచాలకులు, సత్తుపల్లి విత్తన చట్టం, ఎరువులు, పురుగు మందులు చట్టం మీద కూలంకషంగా అవగాహన కల్పించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలిగించకుండా విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అమ్మకాలు జరుపుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు ఈ పి ఓ ఎస్ మెషిన్ రిజిస్ట్రేషన్ ఆపరేషన్ కు సంబంధించి ప్రతి ఒక్క డీలర్ లకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండలాల వ్యవసాయ అధికారులు ఏవీఎస్ ప్రసాద్ రాజు, యరపతినేని శ్రీనివాస రావు, పి. రామ్మోహన్ రావు, ఎం.రూప, ఎం. డి. తాజుద్దీన్, డీలర్స్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులకు పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఆశీర్వాదం...

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**



మండలంలోని మంగళ్ తండా గ్రామానికి చెందిన తేజావత్ అమ్మి – హర్య్జ ల కుమారుడు శ్యామ్ సుందర్ – చామంతిల వివాహం సందర్భంగా బుధవారం పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి మంగళ్ తండా గ్రామంలోని హర్య్జ నివాసంలో హాజరై నూతన వధువరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రదాన కార్యదర్శి మహమ్మద్ ఆసిఫ్ ఫాషా, జిల్లా నాయకుడు మల్లిడి వెంకన్న, మాజీ సర్పంచి తేజవత రాములు, లక్ష్మణ్, కిషన్, స్థానిక నాయకులు రామారావు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన తుంబురు,దయాకర్ రెడ్డి,భూక్యా సురేష్ నాయక్

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**



ఎదులాపురం మున్సిపాలిటీ, పెద్దతండా కి చెందిన బోడా. భద్రు(లేటు), బుజ్జి ల కుమారుడు రవి , సుష్మ ల వివాహ వేడుక కార్యక్రమం పెద్దతండా నందు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి మరియు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ పాల్గొని నూతన వధూవరులకు పట్టు వస్త్రాలు బహుకరించి, నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని వధూవరులను ఆశీర్వదించారు.వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు ధారావత్. రామ్మూర్తి, ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు బానోత్. కిషోర్,బానోత్.హరినాథ్, పూల్య ,సుమన్,నగేష్,నవీన్ పాల్గొన్నారు.

# వైరా ఎస్సై పి. రామారావు ని సన్మానించిన:- బి. ఆర్.ఎస్.నేతలు



**వైరాసూర్యమేజర్ న్యూస్:-**

వైరా సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా నూతనంగా బాధ్యతలు తీసుకున్న పి. రామారావును మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాన్ని అంద జేశారు ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం సీనియర్ నాయకులు వనమా విశ్వేశ్వర రావు, నూకల వాసు, వైరా మాజీ ఎంపీపీ కట్టాకృష్ణార్జున రావు, వైరా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు జిల్లా కోఆప్షన్ మాజీ సభ్యులు లాల్ అహ్మద్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మద్దెల రవి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మట్ట



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

స్థానిక మెట్ట ఆంజనేయ స్వామి గుడి లో గురువారం శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ భక్తులు తో కలిసి పూజా కార్యక్రమం మరియు అన్నప్రసాద కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గాడి చెన్నకేశవరావు ,సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, కమల్ పాషా మరియు సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ, పట్టణ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు..

# ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్

## -పూర్ణకుంభంతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికిన ఆలయ ఈవో,అర్చకులు

## -ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక దైవచింతన కలిగి ఉండాలి - ఎమ్మెల్యే





**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) -**
మండలంలోని పాపకొల్లు గ్రామంలో శ్రీ ఉమా సోమలింగేశ్వర స్వామి దేవస్థాన ప్రాంగ ణంలో గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి 18 అడుగుల విగ్రహాన్ని వైరా నియోజ కవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఆవిష్కరించారు. ముందుగా ఆంజనేయస్వామి విగ్రహ ప్రారంభో త్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కు శ్రీ ఉమా సోమలింగేశ్వర స్వామి ఆలయ ఈఓ, అర్చకులు,గ్రామ పెద్దలు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. పురోహితుల మంత్రోచ్ఛారణ నడుమ హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ భక్తులు ఆలయ ప్రాంగణంలో భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక దైవచింతన కలిగి ఉండా లని,ప్రతిరోజు దైవ సన్నిధిలో కొంత సమయం గడపాలన్నారు .గొప్ప పండుగ వాతావరణం లో విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం సంతోషకం మన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, గ్రామ పెద్దలు పూసాల శ్రీనివాస చారి, రొకటి సురేష్, రామిశెట్టి రాంబాబు, కొదుమూరి కోటేశ్వరరావు, అరిగెల నరసింహా రావు, ధర్మరాజుల వెంకటనారాయణ, శంకర్, నవీన్ రాథోడ్, రాయి బాబు, బండ్ల మధు, భక్తులు పాల్గొన్నారు.

---

# క్షయ వ్యాధి నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం

## -ఎమ్మెల్యే రాందాస్ నాయక్, -క్షయ వ్యాధిగ్రస్తులకు కిట్లు అందజేసిన ఎమ్మెల్యే



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)-**
తెలంగాణ రాష్ట్రంలో క్షయ వ్యాధి నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం పలు కార్యక్రమాలు నిర్వహిస్తోందని వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ పేర్కొన్నారు.గురువారం మండల కేంద్రంలోని ప్రాథ మిక ఆరోగ్య కేంద్రంలో రాందాస్ నాయక్ క్షయ వ్యాధితో బాధపడు తున్న వ్యాధిగ్రస్తులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే కిట్లను అందజేసారు. జూలూరుపాడు మండల పరిధిలో 23 మంది క్షయ వ్యాది గ్రస్థులకు నూట్రిషన్ కిట్లు పంపిణి చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ క్షయ వ్యాధిగ్రస్తులు సకాలంలో వైద్యం పొంది మందులు, బలవర్ధకమైన ఆహారం తీసుకుంటే క్షయవ్యాధి నయ ంమవుతుందన్నారు. ప్రభుత్వ వైద్యశాలలకు వచ్చే రోగులకు డాక్టర్లు వైద్య సిబ్బంది తగు ఆరోగ్య సూచనలు చేయాలని,వారితో మర్యాదగా ప్రవర్తి ంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ తేజస్వి, సిహెచ్ఓ రామ కృష్ణ, టీబీ సూపెర్వైజర్ రఫైల్, హెచ్ వి రాధిక,హెచ్ఏ కృష్ణ,ఎంఎల్ హెచ్ పి లు విద్య, శ్రీనివాస్, అమూల్య, వైద్య సిబ్బంది,ఆశాలు పాల్గొన్నారు.

# సమాజ సేవలో మామిళ్ళపల్లి కృష్ణయ్య

## - కిష్టారం సొసైటీ అధ్యక్షుడు సంతాప సభ



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్**
మండల పరిధిలోని కిష్టారం గ్రామానికి చెందిన సొసైటీ అధ్యక్షుడు మామిళ్ళపల్లి కృష్ణయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందినారు. ఆయన మృతికి గురువారం సంతాప సభను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు,డైరెక్టర్లు హాజరై ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు.అనంతరం వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో పుట్టి, వ్యవసాయం చేసుకుంటూ, అంచలంచెలుగా ఎదిగి, అనంతరం వ్యాపారంపై దృష్టి సారించి,ఉన్నత స్థితికి చేరుకున్న మామిళ్ళపల్లి కృష్ణయ్య సమాజ సేవ చేయాలనే దృక్పథంతో, తాను సంపాదించిన దాంట్లో కొంతమేరకు ప్రజలకు సేవ రూపంలో అందించాలనే ఉద్దేశంతో రాజకీయ రంగ ప్రవేశం చేశారు. తొలతగా గ్రామ సర్పంచిగా,లైన్స్ క్లబ్ బాధ్యులుగా, సొసైటీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి,ప్రభుత్వ సహకారంతో కిష్టారం లో అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి,కిష్టారాన్ని అభివృద్ధి పథంలో నడిపించారు. ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి పదంలో ముందుకు నడవాలని అనేక సౌకర్యాలు ఏర్పాటు చేసి, పాఠశాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందించిన మహనీయుడు అని అన్నారు.ఆయన మృతి సమాజంలో తీరని లోటు అని సంతాపం వ్యక్తం చేశారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో సొసైటీ వైస్ ప్రెసిడెంట్,తాటి ఈశ్వరి, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ పుల్లారావు , డైరెక్టర్లు అప్పారావు, లోకేశ్వరరావు, అప్పారావు, దుర్గాప్రసాద్, బిక్షపతి,కుమారి,విజయ్ కుమార్ రెడ్డి,రామకృష్ణ, లక్ష్మీనారాయణ,రామకృష్ణ, గ్రామ పెద్దలు ఉడతనేని అప్పారావు, మాజీ సర్పంచ్ పానెం రేణుక ఈశ్వర్, మాజీ ఉపసర్పంచ్ కొలపనేని ధనుంజయ రావు, మాజీ ఎంపీటీసీ పాలకుర్తి సునీత రాజు, సొసైటీ సీఈవో జువ్వాజి వినయ్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

# శభాష్... అబ్దుల్ రెహమాన్

## - తెలంగాణ డీజీపీ చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్న కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్

## - డీఎస్పీ రెహమాన్ ని అభినందించిన ఎస్పీ రోహిత్ రాజు





**కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)-**
పోక్సో కేసులలో త్వరతగతిన దర్యాప్తు పూర్తి చేసి కేసుల పరిష్కారానికి కృషి చేసినందుకు కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్ కి డీజిపి జితేందర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. పోలీస్ శాఖలోని వివిధ విభాగా లలో పనిచేస్తూ ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందికి బుధవారం హైదరాబాదులోని డీజీపీ కార్యాలయంలో రాష్ట్ర డీజీపీ జితేందర్ ప్రశంసాపత్రాలను అందించారు. ఇందులో భాగంగా కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ కి కూడా పోక్సో కేసుల నమోదు, విచారణ, నిందితులకు సాక్ష్యాధారాలతో సహా శిక్ష పడేలా కృషి చేసినందుకు గాను ప్రశంసపత్రాన్ని అందుకున్నారు. ప్రశంసపత్రాన్ని అందుకున్న డీఎస్పీ రెహమాన్ ను గురువారం తమ కార్యాలయంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజ ప్రత్యేకంగా అభినందించారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి భాగ్యరెడ్డి వర్మ

## - డిఎస్పీ రెహమాన్



**కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)-**
అణగారిన వర్గాల ఆశాజ్యోతి గొప్ప సంఘసంస్కర్త భాగ్యరెడ్డి వర్మ అని డిఎస్పీ రెహమాన్ అన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో గురువారం భాగ్యరెడ్డి వర్మ జయంతిని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాగ్యరెడ్డి అసలు పేరు మ్యాదరి భాగయ్య అని, ఎన్నో పోరాటాల ఫలితంగా వర్మ అనే బిరుదు వచ్చిందన్నారు. సమాజంలో అందరూ సమానమేనని, సమసమాజ నిర్మాణం కోసం పోరాటం చేసారన్నారు. అణగారిన, దళితుల అభివృద్ధికి విద్యాసంస్థలు నెలకొల్పి వారి జీవితాల్లో విద్యతో వెలుగులు నింపారని కొనియాడారు. జగన్ మిత్ర మండలిని స్థాపించి దళితుల చైతన్యం కోసం పాటుపడ్డారన్నారు. దేవదాసి, జోగిని వ్యవస్థకు వ్యతిరేకంగా ఉద్యమాలు నడిపి వారి కోసం కృషి సల్పారని అన్నారు. వారి జీవితం ఎంతో మందికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, అడ్మిన్ ఆర్.ఐ లాల్ బాబు, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, ఎం.టి.ఓ సుధాకర్, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు భద్రత ఎక్స్‌గ్రేషియా చెక్కు అందజేసిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
మహిళ పోలీస్ స్టేషన్ లో భాధ్యతలు నిర్వ హిస్తూ అనారోగ్యంతో ఇటీవల మరణిం చిన హెడ్ కానిస్టేబుల్ కె.తిరు మలరావు, ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ జె.క్రిష్ణ కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి 7,99,000/- రూపాయల భద్రత ఎక్సిగ్రేసియా చెక్కు ను గురువారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ...శాఖపరంగా ఎటువంటి సహాయ సహకారాలు అందించేందుకైన పోలీస్ అధికారులు అందుబాటులో వుంటారని అన్నారు. పోలీసు కుటుంబాలకు అన్ని విధాల ఆదుకుంటామన్నారు.

# జర్నలిస్టుల స్వేచ్ఛ హరిస్తే ఊరుకోం..!

-బెదిరింపు చర్యలకు దిగితే సహించం
-జర్నలిస్టులకు అండగా టీడబ్ల్యూజేఎఫ్
- త్వరలో ఫెడరేషన్ ఖమ్మం జిల్లా మహాసభ
-ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ అధ్యక్షుడు విక్రమ్ రావు, ఆర్మీ వీరులకు సంతాపం
-టీడబ్ల్యూజేఎఫ్ పాలేరు నియోజకవర్గ సభ్యత్వ నమోదు సభలో జిల్లా కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, నాయకులు ఖదీర్, కృష్ణ



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**

జర్నలిస్టుల స్వేచ్ఛ హరిస్తే ఊరుకోమని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాస రెడ్డి, జిల్లా నాయకులు సయ్యద్ ఖదీర్, జక్కంపూడి కృష్ణ హెచ్చరించారు. జర్నలిస్టులపై బెదిరింపు చర్యలకు పాల్పడితే సహించమన్నారు. ఎటువంటి పరిస్థితుల్లోనైనా జర్నలిస్టులకు టీడబ్ల్యూజేఎఫ్ అండగా ఉంటుందన్నారు. కూసుమంచి లోని రైతు వేదికలో గురువారం నిర్వహి ంచిన టీడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వ నమోదు సభలో వారు మాట్లాడారు. ఏ జర్నలిస్టు ఏ యూనియన్ లో ఉండాలి అనేది వారి వ్యక్తిగత అంశమని, జర్నలిస్టుల వ్యక్తిగత స్వేచ్ఛను హరించేలా కొన్ని యూనియన్లు వ్యవహ రిస్తున్నాయని పేర్కొన్నారు. అటువంటి యూనియన్లకు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. అదిరిస్తూ ...బెదిరిస్తూ ఎంతో కాలం జర్నలిస్టులను చెప్పుచేతల్లో ఉంచుకోలేమన్నారు. జర్నలిస్ట్ సోదరులు ఫెడరేషన్ లో సభ్యత్వం పొందేందుకు వస్తున్న క్రమంలో ఆయా జర్నలిస్ట్ సంఘాల నేతలు బెదిరింపులకు పాల్పడుతున్నట్లు తెలుస్తోందన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ పోరాట స్ఫూర్తితో జర్నలిస్టులు తమ సంఘం వైపు ఆకర్షితులవుతున్న నేపథ్యంలో వక్రమార్గంలో నియంత్రించే చర్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. టీడబ్ల్యూజేఎఫ్ లో చేరుతున్నారనే కారణంతో ఏ ఒక్క జర్నలిస్ట్ నైనా విధుల నుంచి తొలగిస్తే... అవసరమైతే యాజమాన్యాలతో మాట్లాడి వారికి అన్యాయం జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ప్రజాస్వామ్య బద్ధంగా వ్యవహరించాల్సిన యూనియన్లు ఇలాంటి కుట్రపూరిత వైఖరితో జర్నలిస్టులను నియంత్రించడం ఇకమీదట సాగనీయమని అన్నారు. త్వరలో తన సంఘం జిల్లా మహాసభ అంగరంగ వైభవంగా జరగనుందన్నారు. జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా తమ ఫెడరేషన్ ముందుకు సాగుతోందని తెలిపారు. ఐక్యత, క్రమశిక్షణ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారం అంశాలలో ఫెడరేషన్ చూపుతున్న చొరవతో టీడబ్ల్యూజేఎఫ్ ను ఆదరించేందుకు జర్నలిస్టు లోకం సిద్ధంగా ఉందన్నారు. జర్నలిస్టుల సమస్యలపై టీడబ్ల్యూజేఎఫ్ సాగించిన పోరాటాలను వివరించారు. ఆయా పత్రిక, చానళ్ల లలో తమ జిల్లా ప్రతినిధుల ఒత్తిడిలతోనే తమ హక్కులు కాలరాయ బడుతున్నాయని వస్తున్న ప్రచార మాద్యమాల సమాచారాలు తమను విస్మయానికి గురి చేశాయని అన్నారు. జర్నలిస్టుల హక్కుల సాధన కోసం నికార్సుగా పాటుపడేది టీడబ్ల్యూజ ఎఫ్ మాత్రమే అని అభివర్ణించారు. జర్నలిస్టుల ఆరోగ్య, పిల్లల విద్యా పరమైన అంశాల్లో టీడబ్ల్యూజేఎఫ్ చూపుతున్న చొరవపై ప్రశంసలు అందుకుంటోందని చెప్పారు. ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ అధ్యక్షుడు విక్రమ్ రావు, ఆర్మీ వీరులకు, అమరవీరులకు సమావేశం సంతాపం ప్రకటిం చింది. ఈ సమావేశంలో టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా నాయకులు కూరపాటి గోపి, యెగినాటి మాధవరావు, మానుకొండ రవికిరణ్, కొత్త యాకేశ్, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, ఎస్ కే జానీపాష, కె. వెంకటేశ్వరరావు, పెంద్ర అంజయ్య, యాస లక్ష్మారెడ్డి, నాగిరెడ్డి, కొల్లి హరీష్, గోవిందరెడ్డి, కర్ణబాబు, వీ6 కర్ణ, తదితరులు పాల్గొన్నారు.

# జీళ్ళచెరువులో వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు..

-అభిషేకం, చాలీసా పారాయణము చేసిన భక్తులు..
-భక్తోత్సవంతో హనుమంతుడి ఊరేగింపు..





**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**

మండలంలోని జీళ్ళచెరువు గ్రామంలో గురువారం హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో స్థానిక భక్త భజన కమిటీ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో, హిందూ సంస్కృతి సంప్రదాయ ప్రకారం వేడుకలు నిర్వహించారు. అర్చకులు చిలకమర్రి స్వామినాథన్ చార్యులు ఆధ్వర్యంలో ఆంజనేయస్వామి ఉత్సవ విగ్రహానికి 21 రకాల అభిషేకాలు చేసి, ప్రత్యేక పూజలు చేశారు. వందలాది మంది భక్తుల సమక్షంలో అభిషేకం జరిగింది. అనంతరం స్థానిక భక్త భజన కమిటీ ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణం చేస్తూ శ్రీరామ నామస్మరణ పాటలతో భజనలు చేశారు.

**అంగరంగ వైభవంగా ఊరేగింపు..**

హనుమాన్ జయంతి సందర్భంగా జీళ్ళచెరువు గ్రామాల్లోని ఆంజనేయస్వామి ఆలయం నుంచి గ్రామం మొత్తం శ్రీ హనుమంతుని గ్రామ సేవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్థానిక భక్త భజన కమిటీ ఆధ్వర్యంలో మహిళల కోలాటాలతో, భజన పాటలతో ఎంతో వైభవ్వేత్తంగా ఆంజనేయుడు ఊరేగింపు జరిగింది. వీధి వీధిన ఆంజనేయస్వామికి మహిళలు, భక్తులు జలాభిషేకాలు చేస్తూ పూజలు చేశారు. దీంతో గ్రామ మొత్తం జై హనుమాన్, జై శ్రీరామ్ నామస్మరణతో మారుమోగింది. ఈ కార్యక్రమంలో భక్తులు అంబాల సైదులు, పెంద్ర అంజయ్య, చెన్నా వెంకన్న, చెన్న విజయ్ కుమార్, మల్లెల రవికుమార్, గోగుల అంజయ్య, బొడ్డు నరేందర్, చెన్న వీరభద్రం, బూర్లే రవి, దొంతగాని వీరబాబు, ఎల్లయ్య, గుద్దటి బీషు, మదూరి నర్సింహాచారి, గోపి అంజి తదితర భక్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల పై నమ్మకం కలిగించేలా ప్రణాళికలు





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ పాఠశాలల పై నమ్మకం కలిగించేలా ప్రణాళికలను ఉపాధ్యాయులు సిద్ధం చేసుకోవాలని నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు అన్నారు. మండల కేంద్రంలోని ప్రభు త్వ ఉన్నత పాఠశాలలో నిర్వ హిస్తున్న శిక్షణ తరగతులలో మూడో రోజు వివిధ అంశాల పై ఉపాధ్యాయులకు శిక్షణను అందిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ఉపాధ్యాయులకు ఐదు రోజుల పాటు వివిధ అంశాల పై శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య ను అందించేందుకు శిక్షణ లో పలు అంశాలను వివరించనున్నట్లు పేర్కొన్నారు.పిల్లలలో సబ్జెక్టో మెళుకువలు అర్థమయ్యే రీతిలో బోధించాలని సూచించారు. చదువు కంటే ముందు వినయం... విదేయుత, క్రమ శిక్షణ ను విద్యార్థులకు -నేర్పించాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలల పై విశ్వాసం పెంచేలా ఉపాధ్యాయులు కార్యచరణ ను రూపొ ందించుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు సమిష్టిగా టీం వర్క్ చేసుకొని విజన్ ఏర్పాటు చేసుకో వాలని అన్నారు. బడిబాటలో విద్యార్థులను చేర్పించేందుకు ముందుగా తల్లిదండ్రులకు నమ్మకం కలిగించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు శిక్షణ ఉపయోగపడుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ ఇటిక్యాల సురేష్, వివిధ ఉపాధ్యాయుల సంఘాల ప్రతినిధులు టి. వెంగళరావు,టీ గురవయ్య, కే గోవిందరావు,శ్రీనివాస్ వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సర్దుబాటు ను పారదర్శకంగా చేపట్టాలి

-టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.వెంగళరావు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఉపాధ్యాయుల సర్దుబాటు ను పారదర్శకంగా చేపట్టాలని టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి. వెంగళరావు డిమాండ్ చేశారు.మండల కేంద్రంలో గురువారం జరిగిన యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... డిప్యూటేషన్ పై వెళ్లిన ఉపాధ్యాయులను వారి మాతృ స్థానానికి వెళ్లలేదని... దాని వలన అనేక సమస్యలు వస్తున్నాయని అన్నారు. కావునా ఈ సర్దుబాటు లో వారిని వెంటనే మాతృ సంస్థలకు తీసుకొచ్చిన తరువాతనే ఉపాధ్యాయులు సర్దుబాటు ను చేపట్టాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు రావాల్సిన ఆర్థిక పరమైన బిల్లులను వెంటనే మంజూరు చేయాలని కోరారు.పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులకు గత మూడేళ్ల నుంచి చెల్లించకుండా ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. ఈ పాఠశాలల ప్రారంభం రోజే స్కావెంజర్ ను నియమించాలని కోరారు. 2024 లో చేపటిన కులగణన కు సంబంధించి రెమ్యూలేషన్ వెంటనే విడుదల చేయాలని కోరారు.ఈ సమావేశంలో మండల కార్యదర్శి. కే.గోవిందరావు,బి రామారావు,చిన్న, కోటేశ్వరరావు అనిల్, నాగేశ్వరరావు జ్యోతిర్మయి, జ్యోతి, కోటేశ్వరరావు, వీరబాబు,సురేష్,రాంబాబు పాల్గొన్నారు.

## పెద్దతండాలో వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు..

### -అభిషేకం, చాలీసా పారాయణము చేసిన భక్తులు..

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**



ఖమ్మం రూరల్ మండలం పెద్దతండా లో గురువారం హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో స్థానిక భక్త భజన కమిటీ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో, హిందూ సంస్కృతి సంప్రదాయ ప్రకారం వేడుకలు నిర్వహించారు. ఆంజనేయస్వామి ప్రత్యేక పూజలు చేశారు. వందలాది మంది భక్తుల సమక్షంలో అభిషేకం జరిగింది. అనంతరం స్థానిక భక్త భజన కమిటీ ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణం చేస్తూ శ్రీరామ నామస్మరణ పాటలతో భజనలు చేశారు. హనుమాన్ జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం రెడ్యానాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు .ఈ కార్యక్రమంలో పాల్గొన్న కమిటీ సభ్యులు: బాణోత్ రాంబాబు, బానోత్ కేవుళ్య,బానోత్ శంకర్ , బదవత్ బాలాజీ.బానోత్ మల్సూర్ పాల్గొన్నారు .

## వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు..

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:-**



చింతకాని గ్రామానికి చెందిన చెరుకుపల్లి రవి,మరియమ్మ దంపతుల కుమార్తె వివాహ వేడుకల్లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మడిపల్లి భాస్కర్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షేక్ పాషా లు హాజరై నూతన వధూవరులు ఆశీర్వదించారు. కార్యక్రమంలో చింతకాని చెన్నకేశవ స్వామి దేవాలయ చైర్మన్ ఎడ్లపల్లి శ్రీనివాస్ రావు, వందనం గ్రామ శాఖ అధ్యక్షులు సంజీవరెడ్డి, ఎస్సీ సెల్ మండల కార్యదర్శి చాట్ల చంద్రం కాంగ్రెస్ నాయకులు బండి తిరపయ్య మాతంగి నాగరాజు, ఈ వివాహ వేడుకలలో పాల్గొన్నారు.

## పేదల ముంగిటికి మోకాలు మార్పిడి చికిత్స

### - మమత నుంచి మరిన్ని వైద్య సేవలు, -మమత సంస్థల కార్యదర్శి పువ్వాడ జయశ్రీ

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

పేదల ముంగిటికి మోకాలు మార్పిడి చికిత్సను అందుబాటులోకి తీసుకు వచ్చామని అతి తక్కువ ఖర్చుతో మోకాలు మార్పిడి చికిత్సను అందిస్తున్నామని మమత వైద్య సంస్థల కార్యదర్శి పువ్వాడ జయశ్రీ తెలిపారు. ఇప్పటి వరకు ఆసుపత్రిలో 150 మందికి అత్యంత విజయవంతంగా మోకాలు మార్పిడి శస్త్ర చికిత్స నిర్వహించినట్లు ఆమె తెలిపారు. 150 మోకాలు మార్పిడి శస్త్ర చికిత్స విజయవంతంగా పూర్తయిన సందర్భంగా గురు వారం ఆసుపత్రిలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి వైద్య బృందానికి జయశ్రీ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జయశ్రీ మాట్లాడుతూ, మమత వైద్య సంస్థల ద్వారా పేదలకు నిరంతరం వైద్య సాయం అందిస్తున్నట్లు తెలిపారు. నాణ్యమైన అత్యాధునీక పద్ధతుల్లో మోకాలు మార్పిడి శస్త్ర చికిత్సను నిర్వహిస్తున్నామని పేదలకు అందుబాటులో కార్పొరేట్ సేవలను మమత అందిస్తుందని జయశ్రీ తెలిపారు. అన్ని రకాల వ్యాధులకు మమత సంస్థ ద్వారా పేదలకు వైద్య సాయం అందిస్తున్నామని ఆమె తెలిపారు. మారిన పరిస్థితుల్లో రోగ నివారణ ఆర్థిక అంశాలతో ముడిపడినందున వీలైనంత మేర ఉచిత సేవలను అందించేందుకు మమత సంస్థ ప్రయత్నిస్తుందని తెలిపారు. ప్రముఖ మోకాలు శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ వీరగంధం ప్రసాద్ మాట్లాడుతూ ఇప్పటి వరకు నిర్వహించిన 150 ఆపరేషన్లు నూటికి నూరు శాతం విజయవంతమయ్యాయని, ఏ ఒక్కరికి ఎటువంటి ఇబ్బంది జరగలేదని ఆయన తెలిపారు. ఇతరత్రా సమస్యలు తలెత్తకుండా శస్త్ర చికిత్స నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మమత వైద్య, విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ నరేన్, డాక్టర్ సాయి శిరణి, మమత వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అనురాధ, మమత ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామస్వామి, ఆర్థోపెడిక్ ప్రొఫెసర్ డాక్టర్ వేణుగోపాల్, సర్జన్ డాక్టర్ బాలకృష్ణ, ఆసుపత్రి ఏవో టివి బాబు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఖమ్మం రూరల్ మండలంలో రోడ్ల అభివృద్ధి, అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు శంఖుస్థాపన

### చేసిన రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి.









**ఖమ్మం (సూర్య బ్యూరో):**

అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధి తో పనిచేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం మంత్రి, ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించి, పలు రోడ్ల విస్తరణ, పాఠశాల అదనపు తరగతి గది నిర్మాణ పనులకు శంఖుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి, ముత్తగూడెం వద్ద రూ. 800 లక్షలతో తిరుమలాయపాలెం నుండి తాలేసు తాండ వరకు రోడ్డును రెండు వరసల రోడ్డు గా అభివృద్ధి, ఎన్ఎస్పీ కెనాల్ పై హై లెవెల్ వంతెన నిర్మాణ పనులకు, ఎం.వి. పాలెం ప్రాథమిక పాఠశాలలో రూ. 13.50 లక్షల వ్యయంతో నిర్మించనున్న అదనపు తరగతి గది నిర్మాణ పనులకు, రూ. 1400 లక్షలతో పొన్నెకల్ నుండి పిట్టలవారిగూడెం రోడ్డు, రెండు వరసల రోడ్డుగా అభివృద్ధి పనులకు, కాచిరాజుగూడెం వద్ద రూ. 1900 లక్షలతో చింతపల్లి నుండి కాచిరాజుగుడెం వరకు రోడ్డును రెండు వరసల రహదారిగా అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేశారు.ఎం.వి. పాలెం ప్రాథమిక పాఠశాల వద్ద ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంత్రి, మంజూరు పత్రాలు అందజేశారు. పనులు నాణ్యతతో, సకాలంలో పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## దారమళ్ళ సందీప్ కు జరిగిన అన్యాయం పై అఖిలపక్షం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం

### – తిరుమలాయపాలెం ఎస్సై ను సస్పెండ్ చేసి పోలీసులపై ప్రజలకు నమ్మకం కలిగించాలి' – అఖిలపక్ష నాయకుల డిమాండ్

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**






తిరుమలాయపాలెం ఎస్సై ప్రవర్తన పోలీస్ శాఖకు మచ్చ తీసుకొచ్చేలా ప్రజల్లో నమ్మకం సన్నగిల్లే విధంగా ఉందని అఖిలపక్ష నాయకులు తెలిపారు ఈ ఘటనపై తిరుమలయపాలెం మండల కేంద్రంలో అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చింతల నాగభూషణం మాదిగ సభా అధ్యక్షత వహించగా బిజెపి నుండి జిల్లా అధికార ప్రతినిధి నల్లగట్టు ప్రవీణ్. బిఎస్పీ జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరరావు. కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు రామకృష్ణ. సిపిఎం నాయకులు కొలిచలం స్వామి. బి ఆర్ ఎస్ నాయకులు పోల్పం వెంకటేశ్వర్లు. ఎమ్ఎస్పి జాతీయ నాయకులు వంగూరు ఆనందరావు మాదిగ. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పగిడి కత్తుల ఈదయ్య హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దారమళ్ళ సందీప్ ను దొంగతనం చేయమని ప్రేరేపించిన వారి ని మొదటి ముద్దాయిగా చేరుస్తూ అతనిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి. అలాగే ఈ కేసులో కుల వివక్షత చూపించిన ఎస్ఐ ను విధుల నుండి తొలగించి అతనిపై ఉన్నతాధికారులతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు . దొంగతనం చేయడానికి కారణమైన అభిలాష్ పై పూర్తిస్థాయిలో విచారణ జరపకుండా నామమాత్రంగా విచారణ జరపడంలో ఎస్సై ఆంతర్యం ఏమిటి అని అన్నారు. దళిత సామాజిక వర్గానికి చెందిన దారమళ్ళ సందీప్ ను విచారణ పేరుతో 13 రోజులుగా పలుమార్లు విచక్షణ రహితంగా కొట్టి మానసికంగా ఇబ్బందులు పెట్టిన కారణంగానే సందీప్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు అని అన్నారు . ఎస్సై మరియు ప్రేరేపించిన వారు ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు కావడం వల్ల అభిలాష్ ను కాపాడటం కోసం సందీప్ ను బలి చేశారని అన్నారు, దీనిపై ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి ఎస్సైను విధులు నుండి తప్పించి అతనిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి అన్నారు . పోలీసు చెప్తున్నా వివరాల ప్రకారం దారమళ్ళ సందీప్ గడ్డి మందును బయట ఎక్కడో తాగాడు అని చెబుతున్నారు, అలాంటప్పుడు పోలీసు వారు వారి వాహనంలో ఎక్కించుకొని ఎందుకు ఆసుపత్రికి తీసుకుపోయారని అని వారు ప్రశ్నించారు. అలాగే ఈ ఘటనపై స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కలగజేసుకొని పూర్తిస్థాయిలో విచారణ జరిపించి సందీప్ కుటుంబానికి న్యాయం చేయాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ నాయకులు పగిడిపల్లి బాబు మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గోవింద సురేష్ మాదిగ. ఖమ్మం రూరల్ ఎమ్మార్పీఎస్ మండల సిరిపురపు బొందయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు పోలేపొంగు.రాంగోపాల్ మాదిగ, బిఆర్ఎస్ నాయకులు గంట కృష్ణ, గుగ్గిల అశోక్, నెమలి కిషోర్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కనకం జనార్ధన్, గోవిందా అన్వేష్, చిర్రా చిరంజీవి పోలే పొంగు .రామ్మూర్తి, పిడియాల రామయ్య గద్దల సురేష్, కలకొండ వీరబాబు,కోర్లపాటి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా పలు దేవాలయాల్లో పూజలు

### పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల




**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) -** హనుమాన్ జయంతి సందర్భంగా పాల్వంచ పట్టణంలోని పలు దేవాలయాల్లో జరిపిన పూజల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని పూజలు చేశారు. అయ్యప్ప స్వామి దేవాలయం ప్రాంగణంలోని అభయాంజనేయ స్వామి దేవాలయంలో పూజారి బృందావనం నరసింహమూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఆకు పూజ కార్యక్రమంలో కొత్వాల పాల్గొన్నారు. పాత పాల్వంచలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో జరిగిన పూజల్లో కొత్వాల పాల్గొని పూజలు చేశారు.ఈ సందర్భంగా జరిగిన అన్నదానాల్లో కొత్వాల పాల్గొన్నారు.ఈ కార్యక్రమాల్లో వందలాదిమంది భక్తులు పూజలు చేశారు. కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, పులి సత్యనారాయణ, ఉండేటి శాంతి వర్ధన్, సుంకర వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లికి ఘనంగా సువర్ణ పుష్పార్చన




**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్) -** మండలపరిధిలోని కేశవాపురం జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) లో గురువారంను పురస్కరించుకొని అమ్మవారికి 108 సువర్ణ పుష్పములతో వైభవముగా సువర్ణ పుష్పార్చన నిర్వహించారు. ఇందులో భాగంగా అమ్మవారికి హారతి, మంత్రపుష్పం, నివేదన తదితర ప్రత్యేక పూజలు అర్చకులచే నిర్వహించారు. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదములు స్వీకరించారు.

### పెద్దమ్మగుడిలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

"హనుమాన్ జయంతి" సందర్భంగా దేవాలయ ఆవరణలో గల శ్రీఅభయాంజనేయస్వామి వారికి పంచామృతములతో అభిషేకమును అత్యంత వైభవంగా నిర్వహించారు.అనంతరం హారతి, నివేదన, నీరాజన మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు పూజలలో పాల్గొని తీర్థప్రసాదములు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు అడుసుమిల్లి సాయిబాబా,పెండ్లి రామిరెడ్డి,భూక్యా గిరిప్రసాద్, చెవుగాని పాపారావు, చెరుకూరి శేఖర్ బాబు, సందుపట్ల రమ్య, శనిగారపు శ్రీనివాసరావు , సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు




**దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)-** హనుమాన్ జయంతి సందర్భంగా అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు గురువారం దమ్మపేటలో శ్రీమద్రి ? భక్తాంజనేయ స్వామి ఆలయంలో, పార్కలగండి, కొమ్ముగూడెం, బొగ్గంరాజుల గుంపు గ్రామాల్లో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో వారి వెంట చీకటి రామారావు,మాదాల కేశవరావు, పద్దం భాస్కర్ రావు, దొడ్డ మాధవరావు, సోయం రాజాబాబు, సోయం ఎర్రయ్య, బుద్దుల కృష్ణ,బుద్దుల వెంకటేశ్వరరావు, సురేష్, సోయం కిరణ్, యార్లగడ్డ శ్రీను, గాజుబోయిన ఏసుబాబు, రూప రాంబాబు, కాక శివ శంకర్ ప్రసాద్,తదితరులు ఉన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న ప్రముఖ నాయకులు



**దమ్మపేట,సూర్య (మేజర్న్యూస్)-** మండలపరిధిలోని అంకంపాలెం గ్రామంలో పెనుబల్లి సత్యం,సత్యావతి దంపతుల కుమారుడు నరేష్,దీవింద్ర ల పరిశుద్ధ వివాహ వేడుకలో భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ వేడుకల్లో దమ్మపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాక రమేష్, హై కోర్ట్ లాయర్ పెనుబల్లి రమేష్, తెలంగాణ ఉద్యమ నాయకులు దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ముళ్లపూడి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ మడకం రాజేష్,ఆలమూరు కామేశ్వరరావు, తంగెళ్ల విశ్వనాధ్, సోయం వెంకటేష్, టెలికాం డైరెక్టర్ రామ్ లక్ష్మణ్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నంబాల కేశవరావుది ఎన్కౌంటర్ కాదు... ప్రభుత్వ హత్య

### ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక నిరసన



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) -** మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావుది ఎన్కౌంటర్ కాదనీ ప్రభుత్వహత్య అని ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావం వేదిక ఆరోపించింది. గురువారం స్థానిక కొత్త బస్టాండ్ ఏరియాలోని అంబేద్కర్ విగ్రహం ఎదురుగా జరిగిన నిరసన కార్యక్రమంలో మాట్లాడారు. ఆపరేషన్ కగార్ ను కేంద్ర ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలని, కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు పార్టీలకు వెంటనే చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా దండకారణ్యంలో ఉన్న 600 పోలీసు క్యాంపులను ఆరు లక్షల సాయుధ బలగాలను వెంటనే తొలగించి మధ్య భారతంలో ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని ఉంది వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక నాయకులు పృద్వి, రాశుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళాను వినియోగించుకోండి

### కాంగ్రెస్ ఓబీసీసెల్ మండల అధ్యక్షులు రామకృష్ణ(ఆర్కె)



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -** వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, సింగరేణి కాలరీస్ సంస్థ సహకారంతో ఈ నెల 24న వైరా పట్టణంలో నిర్వహించే మెగా జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు గోపు రామకృష్ణ (ఆర్కె)నాయుడు ఒక ప్రకటనలో కోరారు. మండలంలోని నిరుద్యోగులకు ఇదొక చక్కని అవకాశమని పేర్కొన్నారు. మెగా జాబ్ మేళాలో 80 కి పైగా ప్రవేట్ సంస్థల సహకారంతో 5 వేల నిరుద్యోగ యువత ఉద్యోగావకాశాలు పొందే అవకాశం ఉంటుందన్నారు. మండలంలో 10తరగతి, ఇంటర్, డిగ్రీ, డిప్లమా, ఐటిఐ, బిటెక్, ఫార్మసి ఉన్నత విద్యను చదివి న నిరుద్యోగ యువత ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజా పాలనలో నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి కల్పనే లక్ష్యంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఈ మెగా జాబ్ మేళాను నిర్వహించారని పేర్కొన్నారు.ఈనెల 24న గవర్నమెంట్ హై స్కూల్, జూనియర్ కాలేజ్లో నిర్వహించే మెగా జాబ్ మేళాలో నిరుద్యోగ యువత తమ చదువుకు సంబంధించిన ధృవ పత్రాల జిరాక్స్ కాపీలను జతచేసి జాబ్ మేళాలో పాల్గొనవలసిందిగా రామకృష్ణ (ఆర్కె) నాయుడు కోరారు.

## ప్రకటించిన రూ 5వేలు బోనస్ తక్షణమే చెల్లించాలి



**టేకులపల్లి, సూర్య(మేజర్న్యూస్) -** కోయగూడెం ఎల్ఎస్ఎన్ ఓబిలో విధులు నిర్వహిస్తున్న బ్లాస్టింగ్, ఇతర విభాగాలలో కాంట్రాక్టు కార్మికులకు సుమారు 18 మందికి సింగరేణి ప్రకటించిన రూ 5వేలు లాభాల బోనస్ నేటి వరకు చెల్లించకపోవడం బాధాకరమని భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్ టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ అన్నారు.గురువారం కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై కేఓసి మేనేజర్ కు కార్మికుల తో కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ 18 మంది కార్మికులు బోనస్కు, అర్హులే అయినప్పటికీ లిస్టులో పేర్లు నమోదై ఉన్నప్పటికీ ,బోనస్ నేటి వరకు చెల్లించలేదని,అట్టి బోనస్ చెల్లింపు పై సంబంధిత అధికారులకు పలుమార్లు విన్నపించుకున్నప్పటికిని ,ఫలితం లేకుండా పోయిందన్నారు.తక్షణమే అర్హులైన కార్మికులకు బోనస్ చెల్లించని ఎడల, పిఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని తెలిపారు. సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని కార్మికులకు బోనసు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో గొగ్గల లక్ష్మయ్య ,సమ్మయ్య, సంపత్ ,భూక్య శ్రీను, బానోతు శ్రీను ,వస్త్రం, మాన్సింగ్,యాదగిరి, రత్నాచారి తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక ఉద్యమ నేత పర్స సత్యనారాయణ వర్ధంతిని నిర్వహించిన సిఐటీయు



**ఇల్లందుటౌన్, సూర్య (మేజర్న్యూస్)-** కార్మికోద్యమ నేత పేద బడుగు బలహీన వర్గాల పక్షపాతి పాల్వంచ మాజీ ఎమ్మెల్యే, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ తొలి అధ్యక్షులు పర్స సత్య నారాయణ 10వ వర్ధంతి సందర్భంగా సిఐటియు శ్రేణులు స్థానిక బిల్డింగ్ వర్కర్స్ అడ్డా పై పర్స సత్యనారాయణ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం తాళ్లూరి కృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో అబ్దుల్ నబి పాల్గొని మాట్లాడుతూ కార్మిక కుటుంబాలతో పర్సా జీవితం ముడి పడి ఉన్నదని కొత్తగూడెం లోనే తన అంత్యక్రియలు జరుపాలని ఆయన కోరిక మేరకు కొత్తగూడెం లో అంత్యక్రియలు జరిగాయని కార్మిక పక్ష పాతిగా పని చేసిన మహా నేత అని అన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని నాడు ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో ఎంఎల్ఏగా విశాఖ ఉక్కు సాధన కోసం తన శాసన సభ సభ్యత్వానికి రాజీనామా చేసిన ఘనుడు పర్స సత్యనారాయణ అని కొనియాడారు.ఆయనకు నివాళి అర్పించడం అంటే కార్మికుల శ్రేయస్సు కోసం పని చేయడం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మహమూద్ సత్యనారాయణ కోరి, రమేష్, సామ్యా,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.